


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 204 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 13 మార్చి 2024 పేజీలు : 12 వెల: 2/-

# అభివృద్ధిని చేతల్లో చూపాం

## 'కృష్ణా' రిటైనింగ్ వాల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి జగన్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్**

రాష్ట్రంలో అభివృద్ధిని చేతల్లో చూపామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గత 58 నెలల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. విజయవాడలో రూ.620.93 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. విజయవాడ కృష్ణలంక వాసులు కృష్ణా వరద ముంపు బారిన పడకుండా నది వెంబడి రూ.369.89 కోట్లతో నిర్మించిన రిటైనింగ్ వాల్‌ను, నదీ తీరంలో రూ.12.4 కోట్లతో నిర్మించిన రివర్ వ్యూ పార్క్‌ను ప్రారంభించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రూ.239 కోట్లతో చేపట్టిన సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నగరంలో అర్హులైన 31,866 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కనకదుర్గ వారధి వద్ద జరిగిన కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 2.26 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నదిని ఆనుకొని ఉన్న కృష్ణలంక రణదీర్‌నగర్, కోటినగర్, తారకరామ నగర్, భూపేష్ గుప్తా నగర్, పోలీస్ కాలనీ, రామలింగేశ్వర నగర్ ప్రాంతాల్లోని సుమారు 80 వేల మంది నివాసితులకు కృష్ణా వరద ముంపు బారి నుంచి విముక్తి లభిస్తుందన్నారు. కృష్ణా నదికి 12 లక్షల క్యూసెక్కుల

వివరాలు 2లో..





## కుప్పకూలిన రష్యా మిలిటరీ కార్గో విమానం..

### 15 మంది దుర్మరణం..

టేకాఫ్ సమయంలో 15 మందితో వెళ్తున్న రష్యన్ %×ూ%-76 మిలిటరీ కార్గో విమానం కూలిపోయింది. మాస్కోకు ఈశాన్యంలో ఉన్న ఇవానోవో ప్రాంతంలోని ఎయిర్ ఫీల్డ్ నుంచి టేకాఫ్ అవుతుండగా మంగళవారం విమానం కూలిపోయినట్లుగా రష్యా తెలిపింది. 8 మంది సిబ్బంది, ఏడుగురు ప్రయాణికులు ఉన్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. విమానంలో ఉన్న వారంతా మరణించినట్లు సమాచారం. టేకాఫ్ అయిన క్షణాల్లోనే ఇంజన్లలో మంటలు వ్యాపించాయి. దీంతో విమానం కుప్పకూలింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. తాజాగా ప్రమాదం జరిగిన ప్రాంతం ఇవానోవో ఉక్రెయిన్ సరిహద్దు నుంచి 700 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంది. ఇటీవల రష్యాలో విమాన ప్రమాదాలు అనుమానాస్పదంగా మారుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ వేళ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. రష్యా అధినేత పుతిన్‌కి ఎదురుతిరిగిన వాగ్నర్ గ్రూప్ చీఫ్ ప్రిగోజిన్ కూడా ఇలాగే అనుమానాస్పదం విమాన ప్రమాదంలో

వివరాలు 2లో..



## దేశంలో 10 వందే భారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ..

**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :**

హోలీ పండుగకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు దేశప్రజలకు గుడ్ న్యూస్ అందించారు. ఏకంగా ఒకేసారి దేశవ్యాప్తంగా 10 వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. దీంతో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 51కి చేరుకుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో సికింద్రాబాద్-విశాఖపట్నం, అహ్మదాబాద్-ముంబై సెంట్రల్, మైసూరు-డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా-లక్నో, న్యూ జల్పైగురి-పాట్నా, పూరీ-విశాఖపట్నం

వివరాలు 2లో..

# డిఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు

**మార్చి 25 వ తేదీ నుంచి హాల్ టిక్కెట్లు**
**మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు పరీక్షలు**
**14 రోజుల పాటు రెండు సెషన్స్ లలో నిర్వహణ**
**విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయుల నియామకం కోసం ప్రకటించిన డిఎస్సీ-2024 పరీక్షల షెడ్యూల్ లో మార్పులు చేసినట్లు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. డిఎస్సీ-2024 పరీక్ష కోసం ఫిబ్రవరి 25 వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. ముందు ప్రకటించిన ప్రకారం ఈ నెల 15 వ తేదీ



వివరాలు 2లో..



## జనసేనలోకి పులపర్తి ఆంజనేయులు

పులపర్తిని పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కల్యాణ్

2 లో




# చంద్రబాబుకు సీఐడీ మరో ఝలక్..

### ఆ విషయంలో మరో కేసు నమోదు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబుకు సీఐడీ మరో ఝలక్ ఇచ్చింది. ఈ మేరకు ఎసైన్డ్ భూముల కొనుగోలు విషయంలో ఏసీబీ కోర్టులో అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. అమరావతిలో ఎసైన్డ్ భూముల విషయంలో 2020లో నమోదు చేసిన కేసులో నిందితుడిగా చంద్రబాబును పేర్కొంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో సీఐడీ పిటిషన్ పరిశీలించాలంటూ ఏసీబీ కోర్టు ఏవోను ఆదేశిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, రాజధాని అసైన్డ్ భూముల కొనుగోళ్లలో చాలా అక్రమాలు జరిగాయంటూ ప్రసాద్‌కుమార్ అనే వ్యక్తి 2020 ఫిబ్రవరి 27న ఇచ్చిన ఫిర్యాదుతో పలువురిపై సీఐడీ కేసు నమోదు చేసింది.?

## మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా పవన్ కళ్యాణ్..

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

:జనసేనాని పవన్ కళ్యాణ్ ఎంపీ గా మచిలీపట్నం నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.టీడీపీ, బీజేపీ లతో పొత్తు కుదిరిన తర్వాత సోమవారం నాడు చంద్ర బాబు ఇంట్లో జరిగిన సమావేశంలో అభ్యర్థుల ఖరారు పై చర్చ జరిగిన సమయం లో పవన్ కళ్యాణ్ మచిలీపట్నం నుంచి ఎంపీ గా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ కాకినాడ నుంచి ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. మచిలీపట్నం ఎంపీ గా పోటీ చేయాలనుకున్న వల్లభనేని



వివరాలు 2లో..

## కాంగ్రెస్, భారాస, మజ్లీస్ ఒక్కటే: కేంద్రమంత్రి అమిత్ షా

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :**

తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భాజపా బూత్ స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. మోదీని మూడోసారి ప్రధానిగా చేద్దామా. 400 ఎంపీ సీట్లను ఆయనకు కానుకగా ఇద్దామా.. అంటూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. "ప్రస్తుతం దేశంలో ఎక్కడికి వెళ్లినా మోదీ నామస్మరణే. మజ్లీస్ అజెండాతోనే కాంగ్రెస్, భారాస పనిచేస్తాయి. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మజ్లీస్‌కు భయపడుతోంది. కాంగ్రెస్, భారాస, మజ్లీస్.. మూడూ వారసత్వ పార్టీలే. అవి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తాయి.

వివరాలు 2లో..





# హర్యానా కొత్త సీఎంగా నాయబ్ సింగ్ సైనీ

### సీఎం ప్రమాణ స్వీకారం.. మరో ఐదుగురు మంత్రులు సైతం..

హర్యానా రాజకీయాల్లో కీలక ఘట్టం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రిగా బీజేపీ నేత నయాబ్ సింగ్ సైనీతో పాటు మరో అయిదుగురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. మనోహర్ లాల్ ఖట్టర్, కేబినెట్ మంత్రులు తమ పదవులకు రాజీనామా చేసిన కొన్ని గంటల తర్వాత నూతన సీఎంగా నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు కన్వర్ పాల్, మూల్ చంద్ శర్మ, జై ప్రకాష్ దలాల్, బన్వారీ లాల్, రంజిత్ సింగ్ చౌతాలాలు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఓబీసీ వర్గానికి చెందిన నయాబ్.. గతేడాది అక్టోబర్‌లో హర్యానా

వివరాలు 2లో..

## అభివృద్ధిని చేతల్లో చూపాం

(మొదటిపేజీ తరువాయి)



వరద నీరు వచ్చినా ప్రజలు భయపడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. రివర్ వ్యూ పార్క్‌కు కృష్ణమ్మ జలవిహార్‌గా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. మోడ్రన్ ఎంట్రీ ప్లాజా, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆట స్థలం, గ్రీనరీతో సుందరంగా, ఆహ్లాదకర వాతావరణంతో ఏర్పాటు చేసిన ఈ పార్క్ నగర వాసులకు కొత్త అనుభూతిని కలిగిస్తుందన్నారు. నగరంలో సుమారు రూ.400 కోట్లతో అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి త్వరగా వెళ్లేందుకు ఫ్లైఓవర్లు నిర్మించామన్నారు. విమానాశ్రయానికి వెళ్లేందుకు గతంలో ఒక ఫ్లైఓవర్ కూడా ఉండేది కాదని, గత ఐదేళ్లలో రెండు ఫ్లైఓవర్లు నిర్మించామని, కనక దుర్గమ్మ ఫ్లైఓవర్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మరో రెండు నెలల్లో అవుటర్ రింగ్ రోడ్ కూడా ప్రారంభం కాబోతోందన్నారు. మంత్రి అంబటి రాంబాబు, ఎంపిలు కేశినేని నాని, మార్గాని భరత్, మున్సిపల్ శాఖ స్పెషల్ సిఎస్ వై.శ్రీలక్ష్మి, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## కుప్పకూలిన రష్యా మిలిటరీ కార్గో విమానం..

(మొదటిపేజీ తరువాయి)

మరణించారు. ఆగతంలో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను తీసుకెళ్తున్న విమానం కూడా ఇలాగే ఉక్రెయిన్ సరిహద్దులోని రష్యా ప్రాంతంలో కుప్పకూలింది. ఈ సమయంలో ఇరు దేశాలు కూడా ఒకరిపై ఒకరు నిందలు వేసుకున్నారు.

## దేశంలో 10 వందే భారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ..

(మొదటిపేజీ తరువాయి)

, లక్నో–డెహ్రాడూన్, కలబురగి – సర్ ఎం విశ్వేశ్వరయ్య, రాంచీ – వారణాసి, ఖజురహో– ఢిల్లీ (నిజాముద్దీన్) ప్రాంతాలు ఉన్నాయి. ఈ రైళ్లు 45 రూట్లలో ప్రాయణించనున్నాయి.

## డిఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి డిఎస్సీ పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల ఈ పరీక్షలను మార్చి 30 వ తేదీ నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తున్నామని మంగళవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 14 రోజుల పాటు రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహించేలా టైం టేబుల్ ను రూపొందించామన్నారు. డిఎస్పీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న వారు షెడ్యూల్ మార్పును గమనించాలని ఆయన సూచించారు. సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు(ఎస్జీటీ) అర్హతలను మార్చడం, టెట్ పరీక్షకు డిఎస్సీ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్ లో మార్పులు అనివార్యమయ్యాయని మంత్రి వివరించారు. సెంటర్లను ఎంపిక చేసుకోడానికి మార్చి 20 నుంచి వెబ్ ఆప్షన్లు ద్వారా అభ్యర్థులకు అవకాశం కల్పిస్తున్నామని, హాల్ టిక్కెట్లను మార్చి 25 వ తేదీ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. నూతన షెడ్యూల్ ద్వారా లభించిన అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలని మంత్రి బొత్స సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్, భారాస, మజ్లీస్ ఒక్కటే: కేంద్రమంత్రి అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

ఓబీసీల గురించి ఆ మూడు పార్టీలు ఎప్పుడైనా ఆలోచించాయా? కేవలం వారసుల సంక్షేమం గురించి మాత్రమే ఆలోచిస్తాయి. కాంగ్రెస్ పాలన అంతా కుంభకోణాల మయం. తెలంగాణ ప్రజలు భాజపాకు 12 ఎంపీ సీట్లు తగ్గకుండా ఇవ్వాలి. మోదీ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో ఏడాదికి రూ.6వేల చొప్పున వేస్తూ.. అండగా ఉంటోంది. వచ్చే ఐదేళ్లలో దేశమంతటా.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీరు ఇస్తాం. ఇప్పటికే 14 కోట్ల ఇళ్లకు మంచినీటి నల్లా కనెక్షన్లు ఇచ్చాం. పదేళ్ల యూపీఏ పాలనలో తెలంగాణకు రూ.1.17లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. మోదీ పాలనలో ఇప్పటికే రాష్ట్రానికి రూ.5లక్షల కోట్లు వచ్చాయి. భాజపా ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదు" అని వివరించారు.

## మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా పవన్ కళ్యాణ్..

(మొదటిపేజీ తరువాయి)

బాలశౌరి నీ అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేయించేందుకు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కాకినాడ ఎంపీ అభ్యర్థి గా సానా సతీష్ జనసేన తరపున పోటీ చేయనున్నారు.

## హర్యానా కొత్త సీఎంగా నాయబ్ సింగ్ సైనీ

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 1996లో అయన రాజకీయ జీవితం ప్రారంభమైంది. 2000 వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో కలిసి పనిచేశారు. 2002లో అంబాలాలో బీజేపీ యూత్ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2005లో అంబాలాలో జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. కొత్తగా ఏర్పడిన కేబినెట్ లోని కన్వర్ పాల్ 2014 నుంచి 2019 వరకు హర్యానా శాసనసభ స్పీకర్‌గా ఉన్నారు. రెండుసార్లు జగద్రి అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. జై ప్రకాష్ దలాల్ 2019లో లోహారు నుంచి హర్యానా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2014లో బీజేపీలో చేరిన ఆయన వివిధ పదవులు అధిష్ఠించారు. బన్వారీ లాల్ 2019లో బవాల్ నుంచి గెలుపొందారు. రంజిత్ సింగ్ చౌతాలా స్వతంత్ర ఎమ్మెల్యే. ఈయన అంతకుముందు ఇండియన్ నేషనల్ లోక్ దళ్, జనతాదళ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మరియు బీజేపీలో సభ్యుడుగా ఉన్నారు. చౌతాలా 2019 ఎన్నికల్లో రానియా స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. తన మనవడు దుష్యంత్ చౌతాలాతో కలిసి, 2019 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమిలో బీజేపీలో చేరారు.

# జనసేనలోకి పులపర్తి ఆంజనేయులు

### పులపర్తిని పార్టీలోకి ఆహ్వానించిన పవన్ కల్యాణ్

### తాను 2019లో గెలిచి ఉంటే మరిన్ని సీట్లు డిమాండ్ చేయగల స్థితిలో ఉండేవాళ్లమని వివరణ





**భీమవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అయితే, అసాధ్యమనుకున్న పొత్తును సాధ్యం చేశానని వ్యాఖ్యలు

భీమవరం మాజీ శాసనసభ్యుడు పులపర్తి ఆంజనేయులు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తనకు యుద్ధం చేయడమే తెలుసని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో తాను ప్రచారం చేస్తుంటే కొందరు నేతలు వచ్చి.. వారిని తిట్టొద్దు, వీరిని తిట్టొద్దు, వాళ్లు నా బంధువులు అని అడ్డుకున్నారని వెల్లడించారు. రాజకీయాలు అన్న తర్వాత బంధుత్వాలేవీ ఉండవని... నా వర్గమా, ప్రత్యర్థి వర్గమా అని మాత్రమే చూడాల్సి ఉంటుందని పవన్ అభిప్రాయపడ్డారు. అయితే, తనను అడ్డుకున్న నేతలు ఇప్పుడు పార్టీలో లేరని అన్నారు. పొత్తులో భాగంగా తాము కొన్ని సీట్లలోనే పోటీ చేస్తున్నామని, దాంతో చాలామంది ఇంత తక్కువ సీట్లలో పోటీ చేస్తున్నారా అంటున్నారని పవన్ వెల్లడించారు. 2019 ఎన్నికల్లో కనీసం తన ఒక్కడ్ని గెలిపించినా, మరిన్ని సీట్లు డిమాండ్ చేయగల స్థితిలో ఉండేవాళ్లమని, ఇప్పుడిలా తక్కువ సీట్లలో పోటీ చేయాల్సిన పరిస్థితి ఉండేది కాదని వివరించారు. గతంలో చేసిన తప్పులు మనల్ని వెంటాడతాయని, దానికి పరిహారం ఇది అని తెలిపారు. అయితే, 2019లో ఓడిన వ్యక్తి ఇవాళ అసాధ్యమనుకున్న పొత్తును సాధ్యం చేయడంలో కీలకపాత్ర పోషించాడని తన గురించి చెప్పుకున్నారు. ప్రజలు తనకు ఇచ్చిన ప్రేమ, బలం వల్లనే ఇది సాధ్యమైందని వినమ్రంగా తెలిపారు.

**జగన్ ను రాష్ట్రం నుంచి, గ్రంధి శ్రీనివాస్ ను భీమవరం నుంచి తరిమేయాలి**

భీమవరం కుబేరులు నివసించే నగరం. కానీ ఇప్పుడా నగరం ఒక వీధి రౌడీ కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఆ వ్యక్తి చాలామంది నేతలకు బంధువు. ఎవరైనా సరే, తప్పు చేస్తున్నప్పుడు అడ్డుకోవాలి కదా! ఎందుకు అతడ్ని అడ్డుకోవడంలేదు. జగన్ ను రాష్ట్రం నుంచి, గ్రంధి శ్రీనివాస్ ను భీమవరం నుంచి తరిమేయాలి. ఒక వీధి రౌడీని గెలిపిస్తే... రోడ్డు పక్కన సోడా బండ్లు పెట్టుకునే వారిని కూడా బెదిరించే స్థాయికి వచ్చాడు. భీమవరం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అతడు కాపు వర్గానికి చెందినవాడైతే అయ్యుండొచ్చు... సరైన వ్యక్తి కాకపోతే అతడిని ఓడించాల్సిందే.

**సిద్ధం అంటున్న జగన్ కు యుద్ధం ఇస్తాం**

జగన్ సిద్ధం సిద్ధం అంటున్నాడు. ఆయనకు యుద్ధం ఇస్తాం. యుద్ధం తాలూకు అంతిమ లక్ష్యం ప్రభుత్వ మార్పు. వచ్చే ఎన్నికల్లో భీమవరం జలగ సహా జగన్ తాలూకు జలగలను తీసిపారేస్తాం. ఈసారి ఎన్నికల్లో కూటమి గెలవాలి. నేను తక్కువ సీట్లు తీసుకున్నాను అనుకోవద్దు. 175 స్థానాల్లో పోటీ చేస్తున్నవారందరూ మనవాళ్లే అనుకోండి... జనసేన, టీడీపీ, బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయండి.

**నేను భీమవరంలో స్థలం కొనుక్కుంటాను**

భీమవరంలో ఎంతో మంది సంపన్నులు ఉన్నారు. కానీ ఒక వీధి రౌడీకి భయపడుతున్నారు. భీమవరంలో నాకు స్థలం అమ్మడానికి వచ్చిన వ్యక్తిని బెదిరించారు. నాకే స్థలం ఇవ్వడానికి భయపడుతున్నారంటే, అక్కడ రౌడీయిజం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. భీమవరంలో జనసేన పార్టీకి స్థలం చూడమని పులపర్తి ఆంజనేయులు గారిని కోరుతున్నాను. నేను స్థలం కొనుక్కుని పార్టీ ఆఫీసు ఏర్పాటు చేస్తాను. నివాసం కూడా ఉంటాను. ఈసారి భీమవరం సీట్ ను జనసేన పార్టీ కొట్టి తీరాల్సిందే. అవతలి వాళ్లు ఎన్ని కోట్లయినా కుమ్మరించనీ... భీమవరంలో జనసేన జెండా ఎగరాలి. 2019లో పులపర్తి ప్రత్యర్థి పార్టీలో ఉన్నారు. ఆయన వేరే పార్టీలో ఉన్నప్పటికీ భీమవరంలో నేను ఓడిపోగానే నాకంటే ఆయనే ఎక్కువగా బాధపడ్డారు. మీరు పోటీ చేస్తారని ముందే తెలిసి ఉంటే నేను బరిలోకే దిగేవాడ్ని కాదని ఆయన చెప్పారు.

**నా వ్యూహం నాకుంది!**

ఎన్నికల వ్యూహం నాకు వదిలేయండి... నేను చూసుకుంటాను. వాళ్లు వ్యూహం సినిమా మాత్రమే తీస్తారు... నేను వ్యూహం రూపొందించగలను. నా వ్యూహం రాష్ట్రంపై, దేశంపై ఉంటుంది.

## ఎన్ని పార్టీలు అడ్డుకున్నా మళ్లీ జగనే సీఎం..!

### మాజీ మంత్రి కొడాలి నాని

### మోదీని చంద్రబాబు నానా బూతులు తిట్టారని వ్యాఖ్య

### పార్టీని పెట్టింది అమ్ముకోవడానికా అని పవన్ పై విమర్శ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**



దత్తపుత్రుడు పవన్, బీజేపీ వదినమ్మ, కాంగ్రెస్ చెల్లెమ్మ, 420 చంద్రబాబు వీరంతా కలిసొచ్చినా సీఎం జగన్ ను ఏమీ చేయలేరని వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు. మోదీని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్నో తిట్లు తిట్టారని చెప్పారు. మోదీని చంద్రబాబు నానా బూతులు తిట్టారని, ఈ దేశాన్ని మోదీ దోచుకున్నారని అన్నారని తెలిపారు. ఏపీకి పాచిపోయిన లడ్డూలు ఇచ్చారని అన్నది పవన్ కాదా? అని ప్రశ్నించారు. తన తల్లిని దూషించారు, టీడీపీ అంతం చేస్తానని పవన్ కల్యాణ్ గతంలో ప్రగల్భాలు పలికారని చెప్పారు. రాష్ట్రం నాశనమయిందని అందరూ కలిసినట్టు చెపుతున్నారని... ప్రజలకు సంక్షేమం అందిస్తున్నందుకు రాష్ట్రం నాశనం అయిందా? అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీలు, పోర్టులు, జెట్టీలను నిర్మించినందుకు రాష్ట్ర నాశనం అయిందా? అని అడిగారు. ఒకప్పుడు ఒకరినొకరు తిట్టుకున్నారని... ఇప్పుడు సిగ్గు లేకుండా అందరూ కలిసి వస్తున్నారని కొడాలి నాని విమర్శించారు. జగన్ ను ఓడించడమే అన్ని పార్టీల లక్ష్యమని చెప్పారు. పవన్ కల్యాణ్ 21 సీట్లకు వచ్చారని... పార్టీని పెట్టింది అమ్ముకోవడానికా? అని ప్రశ్నించారు. జనసేన ఓట్లు టీడీపీకి బదిలీ అయ్యే పరిస్థితి లేదని చెప్పారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అట్టర్ ఫ్లాప్ అని అన్నారు

## ఇద్దరు ఎమ్మెల్సీలపై వేటు

**మంగళగిరి విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో ఇద్దరు ఎమ్మెల్సీలపై శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు అనర్హత వేటు వేశారు. జనసేనలో చేరిన వంశీకృష్ణ, టీడీపీలో చేరిన సి.రామచంద్రయ్యలపై ఆయన చర్యలు తీసుకున్నారు. వీరిద్దరూ వైసీపీ తరపున ఎమ్మెల్సీలుగా గెలుపొందారు. అయితే ఇటీవల ఇద్దరూ వైసీపీకి గుడ్ బై చెప్పి పార్టీలు మారారు. దీంతో, వీరిపై చర్యలు తీసుకోవాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు, మండలి కార్యదర్శికి మండలిలో చీఫ్ విప్ మేరిగ మురళీధర్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పార్టీ ఫిరాయింపులపై సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం ఇద్దరి సభ్యత్వాలపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేశారు.

## జగన్‌కు ఓటమి భయం

### మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

**మైలవరం విశ్వం వాయిస్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమ పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితో రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ, ప్రజలకు భరోసా కలుగుతాయన్నారు. ఈ మూడు పార్టీల మధ్య పొత్తు కుదరకుండా వైసీపీ చాలా కుట్రలు చేసిందని ఆరోపించారు. ఆ కుట్రలు ఫలించకపోవడంతో వైసీపీకి భయం పట్టుకుందని, ముఖ్యమంత్రి జగన్ ముఖంలో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడనుందని స్పష్టం కావడంతో జగన్ లో టెన్షన్ మొదలైందని చెప్పారు. పొత్తులో భాగంగా టీడీపీ.. లోక్ సభ-17, అసెంబ్లీ-144, జనసేన.. లోక్ సభ-2, అసెంబ్లీ-21, బీజేపీ..

# ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ

### టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల పట్టాల పంపిణీ

### మొత్తం 9వేలమందికి పైగా ఇచ్చారు

### ఆనందం వ్యక్తం చేసిన టీటీడీ ఉద్యోగులు

**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

తిరుపతిలో 9వేలకు మందిగా ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఇంటి స్థలాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటి స్థలం తమ జీవితానికి భరోసానిచ్చిందని ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల పాటు ఎదురుచూసిన ఆనంద క్షణాలు ప్రస్తుతం ఆవిష్కృతమయ్యాయని, ధర్మకర్తల మండలి ఛైర్మన్ తో పాటు అధికారులను జీవితాంతం గుర్తుంచుకుంటామన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులకు, పెన్షనర్లకు స్థలాలు ఇవ్వడాన్ని ఇంటి స్థలాల బ్రహ్మోత్సవంగా అభివర్ణించారు. ఇది ఒక చరిత్ర అని, భవిష్యత్తులో మరెవ్వరికీ ఇది సాధ్యం కాదని తెలియజేశారు. గెలుచుకోవాలనుకుంటున్నారా?డీల్స్ చూడండి

ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా.. ఇంత తక్కువ వ్యవధిలో టీటీడీలో పనిచేస్తున్న 9,000 మందికి పైగా ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వడంతో తన జీవితం ధన్యమైందన్నారు టీటీడీ పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి. తిరుపతి మహతి ఆడిటోరియంలో టీటీడీ ఉద్యోగులకు మూడో విడత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పండుగ కార్యక్రమంలో ఛైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టీటీడీ ఛైర్మన్, ఈవో శ్రీ ఏవి.ధర్మారెడ్డి కలిసి 4 వేల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఇంటిస్థలం ప్రొసీడింగ్స్ అందజేశారు.తన మనసు ఆనందంతో నిండి పోయిందన్నారు భూమన

16 ఏళ్ల క్రితం తాను టీటీడీ ఛైర్మన్ గా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ఆదేశాలతో టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు భూమన. తన పదవీకాలం ముగిసిన తర్వాత వచ్చిన అడ్డంకుల కారణంగా ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు నిలిచిపోయిందని, ఆ బాధ ఇప్పటికీ తన మెదడును తొలుస్తోందని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రెండోసారి తనకు టీటీడీ ఛైర్మన్ గా అవకాశం వచ్చిందన్నారు. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకే స్వామివారు తన భుజం తట్టినట్టుగా భావిస్తున్నానని అన్నారు.



సర్వీసులో ఉన్న ఉద్యోగులతో పాటు విశ్రాంత ఉద్యోగులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని సంకల్పం చేసుకున్నానన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే అంగీకరించారని చెప్పారు.

వడమాలపేట, పాదిరేడు అరణ్యం వద్ద రెండు విడతల్లో 432 ఎకరాల్లో 5,221 మంది ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయించామన్నారు. ప్రస్తుతం ఏర్పేడు మండలం పల్లం వద్ద ఉద్యోగులకు, సర్వీస్ పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లకు కలిపి 4000 మంది ఇంటి స్థలాలు కేటాయిస్తున్నట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతాయుమైన ప్రభుత్వం ఉండబట్టే టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాల కేటాయింపు జరిగిందన్నారు. ఇంకా మిగిలిపోయిన ఉద్యోగులు, పెన్షనర్లకు అందరికీ తప్పకుండా ఇంటి స్థలాలు కేటాయిస్తామని తెలియజేశారు. అదేవిధంగా టీటీడీలోని కార్పొరేషన్, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులందరికీ రు.5 వేల నుండి రూ.20 వేల వరకు వేతనాలు పెంచినట్లు తెలియజేశారు. ఇలాంటి మంచి పనులు చేపట్టేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న టీటీడీ ఈవో శ్రీ ఏవి.ధర్మారెడ్డికి, జేఈవో శ్రీ వీరబ్రహ్మంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వడమాలపేట, పల్లం ప్రాంతాల్లో టీటీడీ ఉద్యోగులకు, పెన్షనర్లకు కేటాయించిన ఇంటి స్థలాలకు సంబంధించి కొన్ని పత్రికలు, కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు టీటీడీ ఈవో ధర్మారెడ్డి. వడమాలపేట వద్ద రెండు విడతల్లో కలిపి 432 ఎకరాల్లో 5,221 మంది ఉద్యోగులకు ఇంటి స్థలాలకు సంబంధించి లేఅవుట్, ప్లాట్ నంబర్లు వేసి, డిప్ తీసి ప్రొసీడింగ్స్ అందించామన్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ భూమి కొనుగోలు, లేఅవుట్ అభివృద్ధి పనుల కోసం రూ.150 కోట్లు వెచ్చించామని వెల్లడించారు.అదేవిధంగా ఏర్పేడు మండలం పల్లం గ్రామం వద్ద 400 ఎకరాలు ప్రభుత్వం నుండి కొనుగోలు చేసేందుకు రూ.90 కోట్లు వెచ్చించామని, 320 ఎకరాలను ఇప్పటికే జిల్లా అధికారులు టీటీడీకి స్వాధీనం చేశారని చెప్పారు. స్వాధీనం చేసుకున్న స్థలంలో ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయిస్తూ ప్రస్తుతం ప్రొసీడింగ్స్ ఇస్తున్నామని, వెంటనే ప్లాట్ నంబర్లు వేసి, డిప్ తీసి ఉద్యోగులకు కేటాయిస్తామని వివరించారు. ఇక్కడ 723 మంది ఉద్యోగులకు, 3277 మంది పెన్షనర్లకు కలిపి 4,000 మందికి ఇంటి స్థలాల కేటాయిస్తున్నామని తెలియజేశారు. 2015వ సంవత్సరం వరకు చేరిన రెగ్యులర్ ఉద్యోగుల్లో 800 మంది, పెన్షనర్లు 1,780 మంది ఇంకా మిగిలారని చెప్పారు. పల్లం వద్ద ప్రస్తుతం 100 ఎకరాలు మిగులుగా ఉందని, మరో 200 ఎకరాలు ప్రభుత్వం నుండి కొనుగోలు చేసి మిగిలిన 2,580 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని తెలియజేశారు. ఉద్యోగుల ఇంటి స్థలాల కోసం ఇప్పటివరకు దాదాపు రూ.240 కోట్లు టీటీడీ ఖర్చు చేసిందని తెలిపారు. ఉద్యోగులు ఇప్పటివరకు రూ.85 కోట్లు టీటీడీకి తిరిగి చెల్లించారని, మిగిలిన ఉద్యోగులందరూ టీటీడీకి సొమ్ము చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కోరారు.

# ఎడిటర్ వాయిస్

## మంటలు రాజేసేందుకే!

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన లౌకిక భారతాన్ని విచ్ఛిన్నం చేసేందుకు వినాశకర పౌరసత్వ చట్ట సవరణ -2019ని ఎన్నికల ముంగిట మోడీ ప్రభుత్వం మళ్లీ ముందుకు తెచ్చింది. మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం దేశ సమగ్రత, సమైక్యతకు గొడ్డలిపెట్టు. ఎన్నికల్లో లబ్ధిపొందాలన్న యావతో వివాదాస్పద సిఎఎ అమలుకు అది తెగబడింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా 2019-20లో దేశవ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. ప్రభుత్వ రాక్షసత్వానికి దాదాపు వంద మంది బలయ్యారు. అప్పట్లో తాత్కాలికంగా వెనక్కితగ్గి%‰ా% ఇన్నాళ్లూ కోల్డ్ స్టోరేజిలో పెట్టిన ఈ చట్టాన్ని ఎన్నికల ముంగిట అందునా రంజాన్ ఉపవాసాలు ప్రారంభమైన ముందురోజున నోటిఫై చేయడం దాని దుష్ట ఎజెండాలో భాగమే. విచ్ఛిన్నం చేసే మత విభజనను తెచ్చి రోజురోజుకూ పెరిగిపోతున్న ధరలు, నిరుద్యోగం, కుంగిపోతున్న ఆర్థిక వ్యవస్థ లాంటి అంశాలన్నీ పక్కనపెట్టి భావోద్వేగ అంశాలను, మతపరమైన అంశాలను రెచ్చగొట్టడం వల్లే ప్రయోజనం పొందాలనేది బిజెపి కుతంత్రం. 2019లో ఎన్నికల ముందు పుల్వామా, సర్జికల్ స్ట్రైక్స్, దేశభక్తి లాంటి అంశాలను ముందుకుతెచ్చినట్టే%‰ా% ఇప్పుడూ సిఎఎ లాంటి అంశాలతో లబ్ధిపొందాలని ఆ పార్టీ చూస్తోంది.

పౌరసత్వ సవరణ చట్టాన్ని 2019 డిసెంబర్ 11న పార్లమెంట్‌లో ప్రతిపక్షాల బహిష్కరణ మధ్య అత్యంత అప్రజాస్వామిక రీతిలో ఆమోదింపజేసుకుంది. ఎన్‌డిఎ భాగస్వాములతోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల ఎంపిలు ఆనాడు దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ చట్టం ప్రకారం 2014 డిసెంబరు 31కి ముందు పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుండి మనదేశానికి వలస వచ్చిన హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, క్రైస్తవులు, పార్శీలకు భారత పౌరసత్వం ఇస్తారు. ఈ చట్టం అమలును జాతీయ పౌర పట్టిక ఏర్పాటుతో ముడిపెట్టడం ముస్లిం పౌరులను లక్ష్యంగా చేసుకునేందుకే. రాష్ట్రాల్లో పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే వారి గుర్తింపు, పేర్ల నమోదు క్రమం నుండి రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా చేయడం చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన రాష్ట్ర ప్రభుత్వాలను మినహాయించింది. ఇది భారత ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తికే విరుద్ధం.

ఈ చట్టాన్ని మూడు దేశాలకే పరిమితం చేయడం, మతం ఆధారంగా తీసుకురావడం 1955లో తీసుకొచ్చిన సిఎఎ చట్టానికి, రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకం. రాజ్యాంగంలోని 19వ అధికరణం మతపరమైన స్వేచ్ఛ ఇస్తున్నప్పుడు ముస్లిములకు తప్ప ఇతరులకే పౌరసత్వం ఇస్తామని చెప్పడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? శ్రీలంకలో దశాబ్దాలుగా మతపరమైన హింసను ఎదుర్కొంటున్న శ్రీలంక హిందువులను ఎందుకు మినహాయించారు? తమిళుల పట్ల వివక్షా? ఇప్పుడు ముస్లిములను మినహాయించిన వారు తరువాత క్రైస్తవులను, ఇతర మైనార్టీలను మినహాయించరా? వంటి ప్రశ్నలనేకం.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం కులం, మతం, రంగు, జాతి, ప్రాంతం, భాష ఆధారంగా ఎవరిపట్ల వివక్ష ఉండకూడదు. కాని సిఎఎ మత ప్రాతిపదికన వివక్ష పాటిస్తుంది కనుక ఇది రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగ మౌలిక సూత్రాలను (బేసిక్ స్ట్రక్చర్‌ను) మార్చే అధికారం పార్లమెంట్‌కు కూడా లేదని కేశవానంద భారతి కేసు తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఇవేవీ పట్టని మన పాలకులు మతాన్ని అడ్డగోలుగా రాజకీయ ప్రయోజనాలకు వినియోగిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో 'జై భజరంగి' అంటూ ఓట్లు వేయాలని ప్రధాని స్వయంగా పిలుపునిచ్చారు. 'పాకిస్తాన్‌కు వెళ్లండి.. లేదా కబరిస్థాన్‌కు వెళ్లండి%‰ా%' అంటూ వీరంగం వేయడం, బుల్డోజర్లతో నివాసాలను కూల్చివేయడం.. కమలం పార్టీకి, ఆ పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వాలకు నిత్యకృత్యమే. 400 సీట్లు ఇవ్వండి%‰ా% రాజ్యాంగాన్నే మార్చేస్తాం.. సెక్యులర్ దేశంగా భారత్‌ను ఉంచం అని బిజెపి ఎంపి అనంత హెగ్డే అన్నారు. సిఎఎను అమలు చేయబోమని ఇప్పటికే కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ప్రకటించగా, మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే బాటలో నడుస్తున్నాయి. భిన్న మతాలు, ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులకు నియమైన మన దేశానికి ఈ చట్టం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. మత మారణహోమాన్ని రగిలించే మతోన్మాద శక్తుల ఆట కట్టించేందుకు యావద్భారత జాతి ఐక్యంగా ముందుకు ఉరకాలి. సిఎఎను తిప్పికొట్టాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్




## సమ్మర్ వచ్చిందని సోడా అధికంగా తాగుతున్నారా.. కిడ్నీలు డేంజర్‌లో పడ్డట్లే!



ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి మొదలుకాగానే ఎండ వేడి మొదలైంది. దీంతో చాలా మంది ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి చల్లగా ఏదైనా తాగడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. ముఖ్యంగా సోడా ఆరోగ్యానికి చాలా మంచిదని ఎక్కువగా సోడా తాగుతుంటారు. అయితే కిడ్నీ సమస్యలు ఉన్నవారు అస్సలే సోడా తాగకూడదు అంటున్నారు వైద్యులు. రోజూ ఒక సోడ డ్రింక్ తాగడం వలన అది కిడ్నీలపై ప్రభావం చూపిస్తుందంట. రోజుకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఇలాంటి సాఫ్ట్ డ్రింక్స్ తాగే వ్యక్తులు, వాటిని ఎప్పుడూ తాగని వారి కంటే దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి బారిన పడే అవకాశం 20 శాతం ఎక్కువగా ఉందని పరిశోధకులు కనుగొన్నారు. అయితే సోడా రోజులో రెండు లేదా మూడు సార్లు తాగడం వలన అధిక రక్తపోటు, రక్తహీనత, ఎముకల వ్యాధి, గుండె జబ్బులాంటివి వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నదంట. అందువలన ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి అతిగా సోడా తాగకూడదని, దాని ప్రత్యామ్నాయం తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

## రోజూ రెండు ఖర్జూరాలు తినండి చాలు.. మార్పు అస్సలు ఊహించరు

**ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతలా మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రతీరోజూ ఖర్జూరాను ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు చెబుంటారు. క్రమంతప్పకుండా ప్రతీరోజూ రెండు ఖర్జురాలు తీసుకుంటే ఎన్నో లాభాలు ఉంటాయని చెబుతున్నారు. ఖర్జూరాలోని సెలీనియం, మాంగనీస్, మెగ్నీషియం, కాపర్ వంటి పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. క్రమంతప్పకుండా రోజూ రెండు ఖర్జూరాలు తీసుకుంటే ఎలాంటి లాభాలు జరుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం..**



ఉదయం లేవగానే ఖర్జూరాలను తీసుకుంటే ఎప్పుడూ ఫిట్‌గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. క్యాన్సర్ దరిచేరకుండా చేస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యానికి కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీని వాడకం వల్ల మలబద్ధకం, జీవక్రియ వంటి సమస్యలు దరిచేరవని సూచిస్తున్నారు.

ఇక యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఐరన్, ఫోలేట్, ప్రొటీన్, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ బి6 వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది అనేక వ్యాధులను నయం చేస్తుంది. ఖర్జూరాల్లో ఫ్రక్టోజ్ పుష్కలంగా లభిస్తుంది. అయితే ఖాళీ కడుపుతో ఖర్జూరాన్ని తీసుకుంటే, కడుపు నొప్పి సమస్య వెంటాడుతుందని చెబుతున్నారు. ఖర్జూరం కడుపు నిండా తినడం కూడా మంచిది కాదు. ఎందుకంటే భోజనం చేసిన తర్వాత కూడా కడుపు నిండుగా ఉంటుంది. ఖర్జూరంలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది.

ఉదయం అల్పాహారం తర్వాత ఖర్జూరను తీసుకుంటే ఇన్‌స్టాంట్ శక్తి లభిస్తుంది. ఖర్జూరాన్ని ఉదయం పూట తినడం వల్ల శరీరంలోని కొన్ని భాగాలు శుభ్రపడతాయి. గుండె, కాలేయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఖర్జూరంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ ముఖ కాంతిని పెంచడంతో పాటు జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. నోట్: పైన తెలిపిన విషయాలు కేవలం ప్రాథమిక సమాచారం మేరకు మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించి వైద్యుల సూచనలు పాటించడమే ఉత్తమం.

## బిర్యానీ ఆకును ఇంట్లో కాల్చి చూడండి..

### జరిగే అద్భుతాలను నమ్మలేరు..! నిజమండోయ్..



**మన చుట్టూ ఉన్న ప్రకృతిలో వేలాది మొక్కలు ఉన్నాయి. ఇవి వివిధ ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. కొన్ని రకాల మొక్కలను ఔషధ మొక్కలుగా సాంప్రదాయ వైద్యంతో పాటు ఇంగ్లీష్ మందుల తయారీలోనూ ఉపయోగిస్తారు.**

ఆరోగ్యానికి ఉపయోగపడే లెక్కలేనన్ని లక్షణాలతో నిండిన అటువంటి అద్భుతమైన మొక్క బిర్యానీ ఆకు.. ఈ ఆకులు ఆహారం రుచిని పెంచడమే కాకుండా పోషకాలను కూడా పెంచుతాయి. బిర్యానీ ఆకులో ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఈ విషయం తెలియక చాలా మంది ఇది ఒక మసాలా అకుగానే భావిస్తారు. అయితే ఈ ఆకులో ఉన్న ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. బిర్యానీ ఆకులతో చేసిన టీ తాగడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనేక పరిశోధనలు చెప్పగా, దీన్ని తినడమే కాకుండా ఇంటిలోపల కాల్చడం, వాసన పీల్చడం వల్ల కూడా అనేక వ్యాధులు నయమవుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

బిర్యానీ ఆకు ప్రయోజనాలు ఏమిటంటే ఇందులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. అందుకే దీనిని శతాబ్దాలుగా ప్రకృతి వైద్యంలో ఉపయోగిస్తున్నారు. సతత హరిత పొద అయిన లారెల్ మొక్క నుండి బిర్యానీ ఆకులు వస్తాయి. ఈ మూలిక ఆకులు నూనె, ఔషధాల తయారీకి కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం, బిర్యానీ ఆకులు వేడిని కలిగిస్తాయి. అందువల్ల కఫ, వాత దోషాలను తొలగిస్తుంది. అంతేకాదు..బిర్యానీ ఆకును కాల్చి ఆ వాసన పీల్చటం వల్ల మనస్సు ప్రశాంతత కలుగుతుంది. ఈ ఆకును బిర్యానీలో ఉపయోగించటం వలన బిర్యానీకి ఒక రకమైన రుచి, వాసన వస్తాయి.

రెండు లేదా మూడు బిర్యానీ ఆకులను తీసుకుని ఒక గదిలో కాల్చటం వల్ల వాటి నుంచి పొగ వ్యాపిస్తుంది. ఈ సమయంలో ఆ గది తలుపులు మూసివేయాలి. ఆ విధంగా ఒక 10 నిమిషాల పాటు తలుపులను మూసి ఉంచాలి. దాంతో ఆ పొగ గదిలో అంతటా బాగా వ్యాపిస్తుంది. ఆ తర్వాత గదిలో మంచి వాసన వస్తుంది. ఆ వాసనను పీల్చుకుంటే కూడా మంచిది. ఇలా చేస్తే మనస్సు ప్రశాంతంగా మారుతుంది. ఒత్తిడి, ఆందోళన అంతా మటుమాయం అవుతుంది. అంతేకాదు, మీ రూమ్ అంతా సువాసనా భరితంగా ఉంటుంది. దోమలు ఉంటే కూడా పారిపోతాయి.

అంతేకాదు.. బిర్యానీ ఆకులతో నిద్రలేమి సమస్య కూడా పరిష్కారం అవుతుంది. బిర్యానీ ఆకులు మీ శరీరానికి విశ్రాంతిని అందించడంలో సహాయపడతాయి. ఇవి మీ మెదడు పనితీరును శాంతపరచడం వల్ల నిద్రలేమిని దూరం చేస్తుంది. నిద్రపోయే ముందు మీ గదిలో నాలుగు బిర్యానీ ఆకులను కాల్చి వాసన పీల్చినా, లేదంటే, ఒక చెంబు నీళ్లల్లో రెండు మూడు బిర్యానీ ఆకులు వేసి మరిగించి ఆ నీటిని తాగినా కూడా మంచి నిద్రకు దారితీస్తుంది.




## చిన్న సూచీల విలవిల



ముంబయి : చిన్న, మధ్యస్థాయి కంపెనీల షేర్ల ధరలు బుడగల్లా పెరుగుతున్నాయని.. అప్రమత్తంగా ఉండాలని సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ పేర్కొనడంతో స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మంగళవారం బిఎస్ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1.31 శాతం, 2.11 శాతం చొప్పున నష్టపోయాయి. మార్చిలో ఇప్పటి వరకు స్మాల్ క్యాప్ సూచీ ఏకంగా 5 శాతం ప్రతికూలతను ఎదుర్కొంది. చిన్న, మధ్య స్థాయి కంపెనీ (ఎస్ఎమ్ఈ)ల విభాగంలో ధరల్లో అవకతవకలు సంకేతాలు కనిపిస్తున్నాయనీ బచ్ సోమవారం హెచ్చరించారు. నష్టభయం అధికంగా ఉండే ఈ విభాగంలో పెట్టుబడులు పెట్టే ముందు మదుపర్లు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. దీంతో ఆ రంగం సూచీలపై ఒత్తిడి నెలకొంది. కాగా బిఎస్ఇ సెన్సెక్స్ 165 పాయింట్ల లాభంతో 73,668కి చేరింది. ఇంట్రాడేలో 73,342 %--% 74,4004 మధ్య కదలాడింది. నిఫ్టీ 3 పాయింట్ల లాభంతో 22,334 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టిసిఎస్, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, రిలయన్స్ షేర్లు అధికంగా లాభపడగా.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఐటిసి, టాటా మోటార్స్, నెస్లే ఇండియా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి.

## మిడ్‌క్యాప్ ఫండ్‌తో రూ.8,490 కోట్ల ఎయుఎం- మోతీలాల్ ఓస్వాల్ వెల్లడి



ముంబయి : మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ 10 ఏళ్లను పూర్తి చేసుకుందని తెలిపింది. తమ ఎఎంసి ఫండ్ దాదాపు రూ.8,490 కోట్ల ఎయుఎంను చేరిందని వెల్లడించింది. 2024 జనవరి 31 నాటికి 2,126 ప్రత్యేక పిన్ కోడ్‌లో 5.3 లక్షల మంది రిటైల్ పెట్టుబడిదారులు తమతో భాగస్వామ్యం అయ్యారని తెలిపింది. ఇందులో టాప్ రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఒక్కటని పేర్కొంది. స్థిరమైన వృద్ధిని సాధించామని మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అఖిల్ చతుర్వేది తెలిపారు. మిడ్‌క్యాప్ ఒక కేటగిరీగా 2004 నుండి మెరుగైన పనితీరును కనబరుస్తోందని ఫండ్ మేనేజర్ నికేత్ షా పేర్కొన్నారు.

## శాఖహారం ప్రియంప్లేట్ భోజనం 7శాతం భారం

### పప్పులు, టమాట ధరల ఎఫెక్ట్‌క్రిసిల్ రిపోర్ట్

న్యూఢిల్లీ : శాఖహారం వ్యయం పెరిగిపోయింది. ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో కుటుంబాల శాఖహారం ప్లేట్ వ్యయం 7 శాతం పెరిగిందని క్రిసిల్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. మరోవైపు చికెన్ ధరలు తగ్గడంతో చికెన్ ప్లేట్ వ్యయంలో 9 శాతం తగ్గుదల చోటు చేసుకుందని వెల్లడించింది. ముఖ్యంగా గడిచిన నెలలో పప్పులు, టమాటా, ఉల్లి ధరలు భారీగా పెరగడంతో శాఖహారం భోజనం ప్రియమయ్యిందని రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ విశ్లేషిచింది. ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లోని అహారోత్పత్తుల ధరలను విశ్లేషించి భోజనం ప్లేట్ వ్యయాన్ని లెక్కగడుతుంది. ఇది సగటు ప్రజల ఖర్చుల్లో మార్పులను సూచిస్తుంది. ఇందులో ప్రధానంగా తృణ ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, మసాలలు, వంట నూనె, గ్యాస్ ధరలను పరిగణలోకి తీసుకుంటుంది. మాంసహారంలో పప్పులకు బదులు బాయిలర్ చికెన్ ధరలను తీసుకుంటుంది. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన నెలలో ఉల్లి, టమాట ధరల్లో వరుసగా 29 శాతం, 38 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. శాఖహార ప్లేట్ భోజనంలో 12 శాతం వాటా వీటిదే.

ఏడాదికేడాదితో పోల్చితే పప్పుల ధరలు 14 శాతం ఎగిశాయి. శాఖహార భోజనంలో పప్పుల వాటా ఇది వరకు 9 శాతంగా ఉంటే.. ఇప్పుడు 20 శాతానికి చేరింది. పప్పులు, ఉల్లి, టమాటా ధరల పెరుగుదల అనేక కుటుంబాల ఆదాయాలను దెబ్బతీస్తున్నాయి. హెచ్చు ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెట్టడంతో పొదుపు శక్తి తగ్గుతోంది.

**5.09 శాతంగా రిటైల్ ద్రవ్యోల్బణం..**

ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 5.09 శాతంగా చోటు చేసుకుందని మంగళవారం కేంద్ర గణాంకాల శాఖ వెల్లడించింది. ఇంతక్రితం నెలలో ఇది 5.09 శాతంగా ఉంది. ఫిబ్రవరిలోనూ ఆహార ద్రవ్యోల్బణం 8.30 శాతం నుంచి 8.66 శాతానికి పెరిగింది. గ్రామీణ ద్రవ్యోల్బణం యధాతథంగా 5.34 శాతంగా చోటు చేసుకుంది. పట్టణ ద్రవ్యోల్బణం 4.92 నుంచి 4.78 శాతానికి తగ్గింది. కూరగాయల ధరలు 27.03 శాతం నుంచి 30.25 శాతానికి ఎగిశాయి.



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం 13 మార్చి 2024

www.viswam voice.com




# వజ్రకూటం సర్పంచ్ గుర్రాజు అక్రమ గ్రావెల్ దందా...!

- తన పంచాయతీ పరిధి గ్రావెల్ అంతా దోపిడీ
- వై.కా.పా. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆగడాలు
- కన్నెత్తి చూడని, పల్లెత్తు మాటనని యంత్రాంగం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

సర్పంచులు పంచాయతీలకు పరిపాలనా అధికారులు. ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ సొత్తుకు ధర్మకర్తలు. ఈ సొత్తును ప్రజాభివృద్ధికి సద్వినియోగం చేయడం, దానిని నానాటికీ అంతకంతకూ పెంచడం, భవిష్యత్తు తరాలకు భద్రపరచడం సర్పంచుల ప్రధాన కర్తవ్యం. అయితే వాస్తవ పరిస్థితి ఈ ధర్మానికి పూర్తి వ్యతిరేకంగా ఉంటోంది. ఒక పక్క పంచాయతీ నిధులు, మరో పక్క ప్రభుత్వ భూములు, వనరుల దోపిడీయే ఇప్పుడు ఏకైక లక్ష్యంగా కనపడుతోంది. అధికార కాంక్షతో అధికార పార్టీలకు విరాళాలకు, ఎన్నికల ప్రచారానికి, ఓట్ల కొనుగోలుకూ విచ్చలవిడిగా లక్షలాది రూపాయలు వ్యయం చేసి గద్దెను ఎక్కడం, ఆపై కోట్లలో ప్రభుత్వ, ప్రజల ఆస్తులను కొల్ల గొట్టేయడమే ఇప్పుడున్న కొందరి సర్పంచ్ ల ఏకైక లక్ష్యం. శుక్రవారం 04.04.2021 న సర్పంచులుగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పుడు అవినీతి, అక్రమాలకూ, ఆశ్రిత, పక్షపాతం, బంధుప్రీతి, ప్రలోభాలకూ తలొగ్గినని, మనసా, వాచా, కర్మణా ప్రజాభివృద్ధికే కట్టుబడి నీతి, నిజాయితీగా పరిపాలన కానసాగిస్తానని ప్రమాణంచేసి పీఠమెక్కి మూడేళ్లు కావస్తున్న తరుణంలో కొందరి సర్పంచులు అవినీతి భాగోతాలు తవ్వేకొద్దీ బయట పడుతున్నాయి.

ఆ కోవలో వెలుగు చూసిన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం పంచాయతీ యువ సర్పంచ్ సకురు గుర్రాజు అవినీతి భాగోమిది. 2011 లో సర్పంచ్ గా పనిచేసిన సకురు సోమరాజు కుమారుడే గుర్రాజు. సెప్టెంబర్ 2005 లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సర్పంచ్ సోమరాజు అండ దండలతో అతని కోడలుగా ఉపాధిహామీ పథకంలో వజ్రకూటం ఫీల్డ్ అసిస్టెంటుగా కొన్నేళ్ళ పాటు ఉద్యోగం చేసి, 2014 నాటికి అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆ ఉద్యోగాన్ని మానేసిన, కొడుకు సర్పంచ్ సకురు గుర్రాజు భార్య మల్లిక సంపాదించిన సొమ్ములతో కొన్నేళ్ళపాటు ఇనుము వ్యాపారం చేసి మానేసిన గుర్రాజు శుక్రవారం 04.04.2021 న వజ్రకూటం సర్పంచిగా పదవి చేపట్టిన గుర్రాజు లేడికి లేచిందే పరుగన్న సామెత మాదిరిగా తన పంచాయతీ పరిధిలోని గ్రావెల్ నిక్షేపాలపై కన్నేశాడు. అధికార పార్టీ అండదండలు ఉన్నాయనే ముసుగులో మండలంలోని అధికారులను గుప్పిట్లో పెట్టుకున్నాడు. తన నియంత పోకడలతో తన పంచాయతీ పరిధిలోని ఏ ప్రభుత్వ శాఖ అధికారి ఐనా సర్పంచ్ చెప్పిందే వేదంగా భావించి గుడ్డిగా, బుద్ధిగా అనుసరించేలా చెప్పుచేతల్లోకి తెచ్చుకున్నాడు. మైనింగ్ వనరులను దృష్టిలో పెట్టుకొని నేను చెప్పిందే నువ్వు చేయాలి. నీ రూల్స్ ప్రకారం ఇక్కడ చేయడానికి కుదరదు. లేదంటే నువ్ దొబ్బేయ్. నీ బదులు ఎవడో ఒకడు వస్తాడు. ఆడు నేను చెప్పినట్టు చేస్తాడంటూ తన కరువైన, పరుషమైన మాటలతో ముఖ్యంగా రెవిన్యూ శాఖను బాగా లొంగదీసుకున్నాడు. కొందరైతే ఆ సర్పంచ్ దగ్గర పని చేయలేమంటూ చేతులు ఎత్తేసి ఇక్కడ విధుల్లో చేరడం మానేసారు. అందువల్ల ఏదో సర్టిఫికేట్టైనా చేయాలి కాబట్టి ఇక్కడకు ఇంఛార్జి వీఆర్వోలే మండల కేంద్రం శంఖవరం నుంచే విధులను నిర్వహించే దౌర్భాగ్య పరిస్థితుల్లోకి రెవిన్యూ శాఖ దిగజారి పోయింది.

ఇంకేం ఉంది... అన్ని అడ్డంకులూ తొలగిపోయాయి. వజ్రకూటం, ఆ పంచాయతీ పరిధిలోని రామన్నపాలెం నదార్తు గ్రామంలోని మైనింగ్ భూముల్లోని గ్రావెల్ దందాకు తెర తీసారు మన నవ యువ సర్పంచ్. ఈ పంచాయతీ పరిధిలో అటవి భూమి 849 హెక్టార్లు, సాగేతర వినియోగంలో ఉన్న భూమి 17 హెక్టార్లు, సాగు చేయదగ్గ ప్రభుత్వ బంజరు భూమి 10 హెక్టార్లు, నికరంగా విత్తిన భూమి 586 హెక్టార్లు, నీటి సౌకర్యం లేని భూమి 566 హెక్టార్లు, వివిధ వనరుల నుండి సాగునీరు లభిస్తున్న భూమి 19 హెక్టార్లు ఉంది. ఐతే వీటిలో అడవి భూమి 849 హెక్టార్లు, ప్రభుత్వ బంజరు భూమి 10 హెక్టార్లలోని గ్రావెల్ ఎర్ర మట్టిని కొల్లగొట్టడం పనిగా పెట్టుకున్నాడు. గ్రావెల్ కావసినవారే యంత్రాలను, వాహనాలను తెచ్చుకుని, అనధికారికంగా రాత్రికి రాత్రే గ్రావెల్ ను తవ్వుకుని తరలించుకు పోతారు. అందుకు సర్పంచ్ కు అనధికారికంగా రాయల్టీ (పన్ను) చెల్లిస్తారు. అధికారులు తనిఖీలు, యంత్ర, వాహనాలు సీజ్ చేయకుండా సర్పంచ్ చూసుకుంటున్నారు. సర్పంచ్ చేతికి మట్టి అంటుకోదు గానీ దండిగా మాత్రం కరెన్సీ కట్టలు మాత్రం ఠంచనుగా అందుతున్నాయి. ఈ విధంగా మూడేళ్ళుగా తన పంచాయతీ పరిధిలోని భూ వనరులను దోచుకుంటూ సర్పంచ్ కోట్ల రూపాయలను కూడబెడు తున్నారు. తర్వాత వచ్చే మండల పరిషత్తు ఎన్నికల్లో మండలాధీశుడు కావడానికి గ్రావెల్ అక్రమ సంపాదన నోట్ల కట్టలతో పునాది వేసుకుంటూ ఉన్నాడు. మండల, జిల్లా అధికార యంత్రాంగం మాత్రం అతని ఆగడాలకు భయపడి గ్రావెల్ దందాపై కనీసం కన్నెత్తి చూడ్డంలేదు. పల్లెత్తు మాటనడం లేదు. అయ్య వారి అవినీతి భాగోతం ఇంతటితో ఐపోలేదు. ఇంకా ఉంది.



## ఒంటెద్దు పోకడలపై కౌన్సిలర్లు కలెక్టర్‌కు పిర్యాదు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం తమ వార్డులో పట్టాలు పంపిణీ కార్యక్రమం తమకు తెలియపరచకుండా, తమను అగౌరపరిచాలనే ఒంట్టేద్దు పోకడలతో నిర్వహించారని అమలాపురం 2,3,4 వార్డులకు చెందిన కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు మంగళవారం పిర్యాదు చేశారు. అమలాపురం పురపాలక సంఘానికి సంబంధించి 2వవార్డు సచివాలయం పట్టాల పంపిణి కార్యక్రమం12వతేదీన అని మాకు తెలియపరిచి, 11 వ తేదినే కార్యక్రమాన్ని పూర్తి చేసారన్నారు. తమకు జరిగిన అమర్యాద, నిర్లక్ష వైఖరి కనపరిచిన 2వ వార్డు సచివాలయ సిబ్బంది పై తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని 2,3,4 వార్డులకు చెందిన కౌన్సిలర్లు ఆశెట్టి నాగ దుర్గా, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, పడాల శ్రీదేవి మాజీ కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు, పడాల నానాజీ కలెక్టర్ కు పిర్యాదు చేశారు.

## గ్రామాల్లో ఎలాంటి భయాందోళన వాతావరణం లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కొత్తపేట ఆత్రేయపురం మార్చి 12.విశ్వం వాయిస్ న్యూస్.**




అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఈసారి అత్యధిక శాతం పోలింగ్ నమోదయ్యేలా ప్రజలకు రక్షణ కల్పిస్తామని రావులపాలెం రూరల్ సీఐ ఎం.రామ్ కుమార్, ఆత్రేయపురం ఎస్సై ఎస్.శ్రీనివాస్ అన్నారు. గ్రామాల్లో ఎలాంటి భయాందోళన వాతావరణం లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు,



సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలు మీకు రక్షణగా ఉన్నాయని తెలిపే విధంగా ఆత్రేయపురం, ర్యాలీ గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, కేంద్ర బలగాల అధికారులు ఆత్రేయపురం, ర్యాలీ గ్రామాల ప్రజలకు భరోసా కల్పించేలా అవగాహన కల్పించారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట ఆత్రేయపురం మార్చి 12. విశ్వం వాయిస్ న్యూస్.**



ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామానికి చెందిన చిట్టూరి కామేశ్వరరావు టెంట్ హౌస్ అగ్నిప్రమాదానికి గురై 20 లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితులకు భరోసా ఇచ్చారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం త్వరితగతిన అందేలా చూడాలని ఆదేశాలు జారీచేశారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## పలుకు పాఠశాలకు ప్రియా పోలిశెట్టి ఆర్థిక సహాయం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



స్థానిక క్వాయర్ బోర్డు వద్ద ఉన్న పలుకు రెసిడెన్షియల్ (డఫ్ అండ్ దం) స్కూల్లో పిల్లలు బాత్రూం డోర్స్ లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని ప్రియా పోలిశెట్టి డోర్స్ నిమిత్తం పదివేల ఆర్థిక సాయం జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిటీ కార్యదర్శులు గుణ్ణం శ్యాంసుందర్,అలివేలు మంగతాయారు, బాలాజీ పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలక్టర్ ఎస్పి

- ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత

**రాజానగరం,విశ్వం వాయిస్ న్యూస్**

రానున్న సార్వత్రిక ఎన్నికలలో గత ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ఓటు నమోదు అయిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక క్యాంపు లని నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాధవీలత స్పష్టం చేశారు. మంగళవారం రాజానగరం మండలం తూర్పు గోనెగూడెం ఎమ్.పి.పి. ఆదర్శ ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 186, 187 లని ఎస్పి పి. జగదీష్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే. మాధవీలత మాట్లాడుతూ, త్వరలో ఎన్నికల కమీషన్ 2024 సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునేలా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక స్వీప్ కార్యకలాపాలను చేపట్టాలని ఆదేశించారు.బూత్ స్థాయి అధికారులు ప్రతి ఒక్క ఓటరు తప్పకుండా పోలింగ్ కేంద్రాలకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎస్పి పి. జగదీశ్,ఆర్డీవో ఏ. చైత్రవర్షిణి, తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్, బి ఎల్ వో లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల గుండె చప్పుడు వైసీపీ

- వైఎస్సార్ సీపీ 14వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వేడుకలు
- రాజమండ్రి ఎంపీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన నాయకులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

పేదల గుండె చప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. మంగళవారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు అత్యంత వేడుకగా నిర్వహించారు. నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జై జగన్, జై భరత్ అంటూ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. నగర వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి మాట్లాడుతూ ప్రజల మనసును గెలుచుకున్న పార్టీ అని, పేదల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ శ్రేణులలో ఇదే స్ఫూర్తి ఉండాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికలలో పార్టీ శ్రేణులంతా సుశిక్షితులైన సైనికులు మాదిరిగా వైఎస్సార్ సీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కష్టపడి విజయ భేరి మ్రోగించాలని అడపా శ్రీహరి పిలుపునిచ్చారు. పార్టీ పరిశీలకుడు రావిపాటి రామచంద్రరావు మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి జగనన్న చేస్తున్న మహా యజ్ఞంలో మనం కూడా భాగస్వాములం కావాలన్నారు. పార్టీ సీనియర్ నేత నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ వైసీపీ అంటే పేదల పార్టీ అని,



చరిత్రకు ప్రతి రూపం అన్నారు. ఎన్నో కష్టాలు, ఎదురు దెబ్బలు తింటూ ఈనాడు పేదల ప్రభుత్వంగా గుర్తింపు పొందిందంటే దాని వెనుక జగనన్న శ్రమ, పోరాటం ఎవరూ మర్చిపోకూడదని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికలలో 50 శాతం ఓటింగ్ షేర్ తో ప్రజలు జగనన్నకు పట్టాభిషేకం చేశారన్నారు. రాష్ట్రంలో 151 అసెంబ్లీ స్థానాలు, 22 లోక్‌సభ స్థానాలను కైవశం చేసుకుందంటే ఇది నిజంగా సంచలన రికార్డు అన్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో 'వై నాట్ 175?' లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడి పనిచేయాలని..మరోసారి సరికొత్త రికార్డు సృష్టించాలని నక్కా శ్రీనగేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు పాలిక శ్రీను, గుర్రం గౌతమ్, ఉమా, ఎం అవినాష్, మహ్మద్ అక్రమ్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత డా.ద్వారపూడి శ్రీనును జాతీయ స్థాయిలో సేవలు చేయడం అభినందనీయులు

- డా.ద్వారపూడి శ్రీనును సత్కరించిన ఎంఎల్ఏ గోరంట్ల
- పలువురు నాయకులు ప్రశంసించారు

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమండ్రి రూరల్ బుచ్చియ్యనగర్ గ్రామంలో ఉంటున్న ద్వారపూడి శ్రీను ఆటోనగర్ లో గ్యాస్ వెల్డింగ్ పని చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.అంతే కాకుండా దైవ సేవకుడిగా పలు ప్రాంతాలలో దైవ కార్యక్రమాలు నిర్వహిస్తు,సి.సి.యమ్.చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించి నిరుపేదలకు సహాయం చేయడంతో పాటు పలు అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు.మన రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ,ఒడిశా,చత్తీస్ గడ్ ,మణిపూర్ రాష్ట్రంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ మధ్య కాలంలో ఢిల్లీకి చెందిన హెూఫ్ థియాజికల్ యూనివర్సిటీ వారు ద్వారపూడి శ్రీను ట్రస్టు ద్వార చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఫిబ్రవరి 9న హైదరాబాద్ లో గౌరవ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగింది. సి.సి.యమ్. చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు, ఐటీడీపీ రాజమండ్రి పార్లమెంట్ ప్రెసిడెంట్ కోరాడ వెంకటేష్,రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి దృష్టికి తెలియ జేశారు.ఈ విషయం తెలుసుకున్న గోరంట్ల వెంటనే



శ్రీనును ఆహ్వానించి నాయకుల సమక్షంలో సత్కరించారు. ఈ సంధర్భంగా గోరంట్ల మాట్లాడుతూ నానియోజకవర్గంలో నా పేరు పెట్టిన బుచ్చియ్యనగర్ గ్రామంలో అతి సామన్య వ్యక్తి ద్వారపూడి శ్రీనుకు డాక్టరేట్ అవార్డు రావడం నాకు చాల సంతోషంగా ఉంది.సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేదలకు ద్వారపూడి శ్రీను చేసిన సేవాకార్యక్రమాలు జాతీయ స్థాయిలో చేయడం చాల అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో అనేక సేవలు అందించి,మరెన్నో అవార్డులను సాధించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్ని వాసుదేవ్,కడియం ఎంపీపీ వేలుగుబంటి ప్రసాద్,రూరల్ మండల అధ్యక్షుడు మత్సెటి ప్రసాద్,వాసిరెడ్డి బాబీ ,మట్ట శ్రీను ,తదితరులు పాల్గోన్నారు.



## ఆర్.టి.ఐ కమీషనర్ చావలి సునీల్‌కు శుభాకాంక్షలు తెలిపిన కావూరి దంపతులు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమీషనర్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన చావలి సునీల్ ను కావూరి సురేష్ కుమార్,కావూరి వరలక్ష్మి దంపతులు మంగళవారం ఉదయం మంగళగిరి కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి బొక్కే బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ ఉన్నత పదవి బాధ్యతలు నిర్వహించుటకు నిజాయితీగా పని చేయగలిగిన చావలి సునీల్ కు అప్పగించటం చాలా సంతోషదాయకం అని అన్నారు.

## అక్రమ ఆయుధాలు కలిగి ఉండటం చట్టరీత్యా నేరం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**



రాజువొమ్మంగి ఆంధ్ర న్యూస్, మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజీవమ్మంగి జడ్డంగి పరిసర ప్రాంత వాసులకు,అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఏఎస్పి జగదీష్ అదహల్లి ఆదేశాల మేరకు రాజవొమ్మంగి సర్కిల్ పరిధిలోగల రాజవొమ్మంగి జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామ ప్రజలకు రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు అక్రమంగా ఆయుధాలు వాడడం చట్టరీత్యా నేరమని అన్నారు, ఎవరివద్దనైన నాటుతుపాకులు గానీ, లైసెన్స్ లేనటువంటి ఆయుధాలుగానీ ఉన్నట్లయితే వారంరోజులలోపు సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛందంగా అప్పగించాలని హెచ్చరించారు ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా ఆయుధాలు కలిగివున్న ఎడల వారిపై భారతీయ ఆయుధాల చట్టం ప్రకారం కేసులు నమోదుచేసి, చట్ట ప్రకారం జైలుకు పంపించడం జరుగుతుంది, తెలిపారు,ఎవరైనా అక్రమంగా ఆయుధాలు కలిగివున్న వారి సమాచారాన్ని పోలీస్ వారికి తెలియజేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఏలేశ్వరంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు





**ఏలేశ్వరం. మార్చి 12. విశ్వం వాయిస్ న్యూస్...**
ప్రశాంత వాతావరణంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.శేఖర్ బాబు,ఏలేశ్వరం ఎస్సై జి.సతీష్ కుమార్ అన్నారు.ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకు కేంద్ర సాయుధ బలగాలతో ఎస్పీ ఎస్.సతీష్ కుమార్,పెద్దాపురం డిఎస్పి కె.లతాకుమారి ఆదేశాలతో ప్రత్తిపాడు సీఐ ఎం.శేఖర్ బాబు,ఏలేశ్వరం ఎస్సై జి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు,ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను కేంద్ర పోలీస్ దళాలు,సివిల్ పోలీసులు సంయుక్తంగా ఏలేశ్వరం టౌన్లో పలు చోట్ల అలాగే లింగంపర్తి, తిరుమాలి,పెద్దనాపల్లి గ్రామాల్లో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాలు భద్రత,భరోసా ఉంటుందని తెలియజేసేందుకు ఈ సంయుక్త కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని,ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు.

## సింహాచలనగర్ శివాలయంలో ఘనంగా శివరాత్రి అన్నసమారాధన - మాసా రామ్ జోగ్



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:**
స్థానిక 49వ డివిజన్ సింహాచలనగర్ లో వైఎస్ఆర్సిపి నాయకులు మాసా రామ్ జోగ్ ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం జరిగింది . కార్యక్రమంలో రామ్ జోగ్ మాట్లాడుతూ పితాని వెంకటేశ్వరరావు 20 సంవత్సరాల క్రితం క్వారీలో లభించిన పురాతన శివలింగం సింహాచలనగర్ ప్రాంతంలో ప్రతిష్టించి,శివాలయం గుడిని కట్టించి , పూజారిగా కూడా ఆయనే విధులను నిర్వహిస్తూ,శివాలయం యొక్క బాధ్యతలను తన భుజస్కంధాలపై మోస్తూ,తనతో పాటు తన కుటుంబ సభ్యులను కూడా ఈ గుడికే అంకితం చేశారని కొనియాడారు.లంక చినబాబు ,రమణ ,సుబ్రహ్మణ్యం, పితాని శివ,నాని తదితరులు సహాయకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు . కార్యక్రమంలో ఆసపు చిన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అందరు విజయమే లక్ష్యంగా సమిష్టి కృషితో పని చేయాలి

### రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ధర్నాల రామకృష్ణకు అభినందనలు తెలుపుతూ చిరు సత్కారం

**కొత్తపేట మార్చి 12. విశ్వం వాయిస్ న్యూస్.**
రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన అంతమందించడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పనిచేయాలని కొత్తపేట మండల టిడిపి నాయకులు అన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొత్తపేట బూత్ కమిటీ క్లస్టర్ల సమావేశం క్లస్టర్ ఇంచార్జ్ కంఠంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో బూత్ కమిటీల పనితీరుపై సమీక్ష జరిపారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను





ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధిగా నియమితులైన ధర్నాల రామకృష్ణను కొత్తపేట తెలుగుదేశం పార్టీ సభ్యులు అభినందనలు తెలియజేస్తూ చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ కమిటీ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

### - బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ 9వ వార్షికోత్సవ సేవలు

**అనకాపల్లి,విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక అనకాపల్లి పట్టణం గాంధీనగరంలో గల బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో సమస్త 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఆశ్రయం పొందుతూన్న పదోతరగతి చదువుతున్న పేద విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీని నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్ల శివశంకర్ మాట్లాడుతూ 2015లో నా స్నేహితురాలు మరియు సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మరియు నేను మా మిత్రులతో కలిసి బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి నాటి నుండి నేటి వరకు అనేకమైన సేవా కార్యక్రమాలు అవగాహన సదస్సులు వృత్తివిద్యా నైపుణ్య కోర్సులను పేద ప్రజలకు,విద్యార్థులకు,సమాజానికి మా వంతు కృషి చేస్తూ వస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు సమాజ అభివృద్ధి కొరకు అనేక సేవలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మేము చేస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రోత్సహిస్తున్న మిత్రులకు శ్రేయోభిలాషులకు పాత్రికేయులకు సమస్త ప్రతినిధులకు కృతజ్ఞతలను తెలిపారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్యాంకు మేనేజర్ లక్ష్మీపతి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థి దశలో చాలా ముఖ్యమైనదని విద్యార్థులంతా బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని బ్రైట్



స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అందించే పరీక్ష సామగ్రిని విద్యార్థులు ఉపయోగించుకొని మంచిగా పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని ఆయన తెలిపారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ లక్ష్మీపతి డి.ఎన్.టి మరియు బిసి సాంఘిక సంక్షేమ వసతిగృహ వార్డింగ్స్ అయినటువంటి నారాయణరావు సత్యనారాయణ మరియు సంస్థ ప్రతినిధుల చేతుల మీదగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ జామెంట్రీ బాక్సులు పెన్నులు తదితర పరీక్షా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బి బి వి ప్రసాద్,పివి కిరణ్మయి,జి రామచంద్రరావు, ఎం శ్రీనివాస్, ఎస్ సుధారాణి,వివిధ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఠాపురం టీడీపీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం

**విశ్వం వాయిస్ న్యూస్**
మాజీ ఎమ్మెల్యే వర్మ పిఠాపురం నియోజకవర్గంలో గల కొన్ని సమస్యలుపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రభుత్వ అనుమతులు, నిధులు లేకుండా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తూ, వైసీపీకి కొమ్ము కాస్తున్న మండల,మున్సిపాలిటి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో కలుషితమై త్రాగు నీరు సరఫరా చేస్తున్నారు,స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వాలని వినతి పత్రం అందజేసారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలో గల పంట పొలాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని వినతి పత్రం అందజేసారు. ఈసందర్భంగా వర్మ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నేను కాపు, బి.సి.మరియు ఇతర కళ్యాణ మండపాలు నిమిత్తం శంకుస్థాపన చేసిన శిలాఫలకాలు పగలకొట్టి,ఆస్థలాలను వైసీపీ అనుచరులకు కట్టబెట్టి,ఈసామజిక కళ్యాణ మండపాలు స్థలాలు మార్చి నూతనంగా శంకుస్థాపన కార్యక్రమాలకు అధికారులు వైసీపీ వారికీ అండగా ఉంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులు లేకుండా అధికారులు పేర్లతో శిలాఫలాకాలు ఏర్పాట్లు. కౌన్సిల్ ఆమోదు లేకుండా, సిఆర్ నంబర్స్ లేకుండా ఏ ఒక పనికి తీర్మానాలు లేకుండా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నారు. నియోజకవర్గం మొత్తం చేబ్రోలు,కొమరగిరి, గొల్లప్రోలు టౌన్ మరియు పిఠాపురం మున్సిపాలిటిలలో నిధులు లేకుండా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నారు.ఎలక్షన్ నోటిఫికేషన్ దగ్గరలో ఉన్నందు వలన, ఇటువంటి లేనిపోని కార్యక్రమాలు పెట్టి, ప్రజలను మోసం చేసి, ఓటర్లును ప్రభావితం చేయడానికి వైసీపీ ఆడతున్న ఒక ఆట. అరబిందో కంపెనీ వారితో వైసీపీ ప్రజాప్రతినిధులు చేతులు కలిపి సిఎస్ఆర్ నిధులతో నియోజకవర్గంలో హడావడిగా శంకుస్థాపనలు చేస్తున్నారు.సార్వత్రిక ఎన్నికలు ముందు, ఖజానాలో ఎటువంటి నిధులు,అనుమతులు లేకపోయినా వైసీపీ ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని అన్నారు.

యు.కొత్తపల్లి మండలం కొమరగిరి పంచాయితీలోని వెంకటరాయపురం చిన్నకలవలదొడ్డి, నాగంపేట, కుతుకూడుమిల్లి పంచాయితీలో పెద్ద కలవల దొడ్డి మరియు మత్స్యకార గ్రామాలు ఉప్పాడ అమీనాబాద్ త్రాగునీరు కలుషితమై బురదతో వస్తుంది. పైపులైన్లు లీకేజీలు, ట్యాంక్స్ ఇవి ఏమీ క్లీనింగ్ లేకపోవడం వలన ప్రజల అనారోగ్యాలకు గురై ఇబ్బంది



పడుతున్నారు. విషపు జ్వరాలు,దద్దుర్లు, స్కిన్ ఎలర్జీలు వస్తున్నాయి.గ్రామాల ప్రజలు త్రాగు నీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తక్షణమే స్వచ్ఛమైన మంచినీళ్లు ప్రజలకు సరఫరా చేయాలనీ, అధికారులకు ఆదేశిస్తారని కోరుకుంటున్నాను. పిఠాపురం మండలం బోగాపురం,ప్రత్తిపాడు, రాపర్తి,రాయవరం, తిమ్మాపురం,వెల్దుర్తి, దొంతమూరు, మాధాపురం,గొల్లప్రోలు నగరా పంచాయితీ, గొల్లప్రోలు మండలం మల్లవరం గ్రామాలు 2, మరియు రమణక్కపేట గ్రామాలలో గల పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయి. తక్షణమే నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరుచున్నాము. సుమారుగా 7 వేల ఎకరాలు పొలాలకు సాగునీరు లేక పొలాలు పూర్తిగా ఎండిపోయాయి. ప్రధాన కాలువలు పూడిక ఆక్రమణలు వలన శివారు ఆయుకట్టుకు నీరు అందడం లేదు,అదే విధంగా కాలువలో గల పూడిక,రాజకీయ నాయకులు ఒత్తిడితో అధికారులు తొలగించడం లేదు.దీంతో శివారు ఆయుకట్టుకు సాగు నీరు అందక ఇబ్బంది పడాల్సి వస్తుంది.కొడవలి గ్రామంలో ఎగువప్రాంతమైన కొడవలి కొండ,చెందుర్తి కొండ, అద్దకొండ,పాతవజ్రకోటం నుండి వచ్చే తుఫాను కారణంగా వరద ప్రవాహం వల్ల పదకొండు గండ్లు పడి పోలవరం మరియు పుష్కర కాలువ వంతెనల మీదుగా వచ్చి కొడవలి ఎస్సి కాలనీని తచేస్తూ వారధి కాలువలో కలిసి ఎగువన వరిపొలాలు మునిగిపోయాయి.కనీసం చూడ్డానికి కూడా వెళ్లలేని పరిస్థితి అధికారులు, తక్షణం పంట నష్ట సర్వే చేసి పరిహారం అందించాలి.తక్షణమే కింద స్థాయి అధికారులకు నీరు విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈకార్యక్రమంలో అల్లుమల్లు విజయ్ కుమార్,సకుమళ్ళ గంగాధర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి క్షేత్రపాలకులైన శ్రీ గోపాల స్వామి వారికి లక్ష తులసి పూజామహోత్సవం

**కొత్తపేట ఆత్రేయపురం మార్చి 12. విశ్వం వాయిస్ న్యూస్.**
ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి క్షేత్రపాలకులైన శ్రీ గోపాల స్వామి వారికి లక్ష తులసి పూజామహోత్సవం వైభవంగా నిర్వహించడమైనది. కార్యక్రమంలో ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాః వాచకం, మండపారాధన, కలశ పూజ, శ్రీ స్వామి వారికి విశేష అభిషేకం, అనంతరం బాలభోగం, తులసి పూజ, శాంతి హోమం, అనంతరం శాంతి కల్యాణోత్సవం నిర్వహించడమైనది. అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని శ్రీ స్వామీ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు అని దేవాలయ కార్యనిర్వహణ అధికారిని తెలియజేశారు.



## కొనసాగుతున్న ఇంటింటికి పలివెల వీరబాబు పాదయాత్ర



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజానగరం నియోజకవర్గంలోని సిపిఐ ఎంఎల్ పార్టీ ఇండిపెండెంట్ అభ్యర్థి పలివెల వీరబాబు గత కొన్ని నెలలుగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇంటింటికి పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పార్టీ నాయకులతో పలివెల వీరబాబు పాదయాత్ర చేస్తూ రఘుదేవపురం సింగవరం వంగలపూడి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ తన పాదయాత్రను కొనసాగిస్తున్నారు.గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకుతున్నారు. వారి అవసరములు తెలుసుకుంటూ, రాబోయే రోజుల్లో మా పార్టీ సిద్ధాంతాలు పేద ప్రజల కోసమేనని, నియోజవర్గంలో పేద ప్రజలకు రావలసిన అనేక సంక్షేమ పథకాలు ఇప్పుడు ప్రభుత్వాలు అందించడం లేదని మా పార్టీ వచ్చినట్లయితే ప్రతి పేదవాడు అభివృద్ధి చెందే విధంగా ప్రణాళిక రూపొందిస్తుందని , ఇప్పుడు ఉన్నటువంటి పార్టీలు బడా బాబులకు భూస్వాములకు మాత్రమే లబ్ధి పొందేలా ఉన్నాయని అన్నారు.



## ఘనంగా వైస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం పట్టణం**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిశ్రీధర్ మరియు మండల అధ్యక్షులు అంబటి భవానినెహ్రూ అధ్యక్షతన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది.ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మరియు నియోజకవర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాస రాజు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక వార్డు కౌన్సిలర్లు మరియు పట్టణ మండలప్రజా ప్రతినిధులు,నాయకులు ఏరియా ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్లు,పళ్ళు పంచిపెట్టి వచ్చే 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ చైర్ పర్సన్ గాథంశెట్టి శ్రీదేవిశ్రీధర్ మరియు మండల అధ్యక్షులు అంబటి భవానినెహ్రూ,పట్టణ వార్డు కౌన్సిలర్లు,గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన ఉమ్మిడి వెంకట్రావు....

**ఏలేశ్వర మార్చి 12. విశ్వం వాయిస్ న్యూస్...**
ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మడి వెంకట్రావు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం బిజెపి పార్టీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో బిజెపి కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి మాట్లాడుతూ కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ ఆదేశాల మేరకు ఆయనచేస్తున్నటువంటి ప్రజా సేవలను చూసిఆకర్షితులై భారతీయ జనతా పార్టీలోకి వెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. అంతేకాకుండా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన అన్నారు. అనంతరం ఆయన బిజెపి పార్టీ అధ్యక్షులు నడ్డాకు, మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్రెడ్డికి, సృజన చౌదరికి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలి

### -ఎస్సై శేఖర్ బాబు



**విశ్వం వాయిస్-అమలాపురం రూరల్**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీధర్ ఆదేశాలకు మేరకు రాబోయే జనరల్ అసెంబ్లీ ఎలక్షన్ 2024 పురస్కరించుకొని ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి అందరూ సహకరించాలని అమలాపురం తాలూకా ఎస్సై శేఖర్ బాబు ఆధ్వర్యంలో ఇందుపల్లి, జనపల్లి మరియు సమానస గ్రామాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు అందరూనిబంధనలు అనుకూలంగా నడవాలని, గ్రామంలో అందరూ అన్నదమ్ములు భావం తో మెలగాలని ,ప్రతి ఒక్కరు అధికారులు సహకరించి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా చందన వాసు పుట్టినరోజు వేడుకలు



**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజవర్గం అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన చేనేత నాయకుడు ప్రముఖ టైలర్ , చందన వాసు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పుల్లేటికుల గ్రామ సర్పంచ్ జల్లిబాలరాజు , బొట్టు బంగారం, వై సాయి ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు , ఒక్కలంక బుల్లయ్య సాలువతో పూలదండలతో చందన వాసుని ఘనంగా సన్మానించారు.

## హైస్కూల్ స్థలం ఆక్రమణ, పట్టించుకోని అధికారులు:




**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:**
అల్లవరం మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ స్థలం నీ కొందరు ఆక్రమించి షాపులు ఏర్పాటు చేశారు. అధికారులు పట్టించుచుపో వడం వల్ల పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలనీ ప్రజలు కోరుతున్నారు.

# దేవగుప్తం, గుండెపూడిలో ఎస్సై హరీష్ ఫ్లాగ్ మార్చ్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం గా జరిగేందుకు ప్రజలు సహకరించాలని, ఎటువంటి విభేధాలు తలెత్తకుండా, పోలీస్ లు అందుబాటులో ఉంటారని, ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అల్లవరం ఎస్సై హరీష్ కుమార్ సూచించారు. అల్లవరం మండలం దేవగుప్తం, గుండెపూడి గ్రామ పంచాయతీ ల వద్ద సర్పంచ్ లు సాధనాల వెంకట్రావు, ఉండ్రు భగవాన్ దాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు . హరీష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు రక్షణ కలిపిస్తామని,ప్రజలకు తోడుగా ఉన్నామని ప్రజలకు తెలియజేసేందుకు మార్చ్ నిర్వహించామని , నిర్భయం గా ప్రతి ఒక్కరూ ఓటు హాజకుని వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర బలగాలు ఎస్సై హరీష్ కుమార్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఎక్కడైనా విభేధాలు జరిగితే తన ద్రుష్టి కి తీసుకురావాలని ఎస్సై కోరారు.

## ముస్లిం ఉద్యోగులకు రంజాన్ మాసం ప్రారంభ శుభా కాంక్షలు తెలిపిన ఎంపిడిఓ



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

స్తానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళ వారం మండలంలోని సచివాలయం లలో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ను కలిసి ప్రభుత్వం రంజాన్ మాసం లో ముస్లిం ఉద్యోగులు కార్యాలయం నుండి సాయంత్రం 4 గం. తర్వాత వెళ్లేలా వెసులుబాటు కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మండలంలో అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ముస్లిం ఉద్యోగులు ఈ పవిత్ర మాసం లో ఈ వెసులుబాటు వినియోగించు కొని భక్తి ప్రవత్తులతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ , సచివాలయం ఉద్యోగులు నూర్, బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ గోదావరి డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ ఎన్నికల్లో రాయపూడి శ్రీనివాస్ ప్యానల్ ఘనవిజయం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

ఈస్ట్ గోదావరి డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ 2024 -27 పదవీ కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. రాయపూడి శ్రీనివాస్ ( ప్రవీణ్ (శ్రీను) ప్యానెల్ అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది.స్థానిక గౌతమ ఘాట్ ఛాంబర్ అఫ్ కామర్స్ కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ ఎన్నికలలో జిల్లాలోని 19 మండలాల సభ్యులు, రాజమండ్రి అర్బన్ లో గల సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకొన్నారు. ఈ ఎన్నికల నిర్వహణ స్టేట్ ప్రెసిడెంట్ , సెక్రటరీ,ఎలక్షన్ అబ్జర్వర్స్,స్థానిక ఎలక్షన్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.సుమారు 1200 ఓట్లు పోల్ అవ్వగా ,రాయపూడి శ్రీనివాస్ ప్యానెల్ విజయం సాధించింది. 2024-27 కల పరిమితి రాయపూడి శ్రీనివాస్ (ప్రవీణ్ మెడికల్ ఏజెన్సీస్) ,పిండి గణపతి దొర (శ్రీ మెడికల్స్), కొండేటి శ్రీనివాస్, దుళ్ల బాబీ (శ్రీ శ్రీనివాస మెడికల్స్ దుళ్ల) తదితరులు ఎన్నికయ్యారు. వి.మణిరాజు (సెక్రటరీ శ్రీకాకుళం జిల్లా), వి రాజా( విశాఖ జిల్లా) సమక్షంలో స్టేట్ సెక్రటరీ కే కరుణాకర్ గుప్త , 2024-27 సర్టిఫికేట్ ఇచ్చారు. ఈ ఎన్నికకు అసోసియేషన్ ఉమ్మడి ఎపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బలభద్ర వెంకట్రాజు (రాజా) విశేష కృషి చేసారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

## అత్యంత ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...

**- ప్రజా సంక్షేమానికే వైయస్సార్ సిపి పార్టీ కట్టుబడి ఉంది.**

**- హామీకి నిలువెత్తు నిదర్శనం వైయస్ జగన్**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఎగురవేసారు. రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ వార్డులోని ఆదర్శ్ నగర్లో వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకుల మధ్య మంత్రి పార్టీ ఆవిర్భావ కార్యక్రమం నిర్వహించారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ప్రతి పేదవాడి భవిష్యత్తు మార్చడానికి వచ్చిన జెండా అని ఈ సందర్భంగా మంత్రి తెలియచేసారు... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదోడి భవిష్యత్తు మార్చడానికి వచ్చిన మన పార్టీని తమ గుండెలో పదిలింగా నిలుపుకున్న ప్రతీ కార్యకర్తకు, అభిమానులకు, నాయకులకు ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గోందేశీ శ్రీనివాస రెడ్డి,పాలిక శ్రీనివాస్,చాప రాజా,ఓదూరి రామకృష్ణ, కోదమల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అవిడి గ్రామంలో అవినీతితో వైసీపీ వారు కోట్లు దండుకున్నారు

**మెరక పేరుతో మట్టిని త్రవ్వి ఊరుని గుల్ల చేసిన వైసీపీ నేతలు బండారు సత్యానందరావు**

**కొత్తపేట మార్చి 12. విశ్వం వాయిస్ న్యూస్.**

ఇళ్ల స్థలాల మెరక పేరుతో మట్టిని త్రవ్వి కొత్తపేట మండలం అవిడి ఊరును వైసీపీ నేతలు గుల్ల చేశారని నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. గ్రామంలో జరిగిన బాబు షఉ్యరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బండారు సత్యానందరావు, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గంటి హరీష్ పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ





పేదల ఇండ్ల స్థలాల మెరక పేరు చెప్పి వైసీపీ నేతలు కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అవిడి గ్రామంలో అవినీతికి పాల్పడి వైసీపీ నాయకులు దండుకున్నారు గాని గ్రామంలో అభివృద్ధిపై మాత్రం దృష్టి సారించలేదని అన్నారు. హరీష్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం వచ్చాకా ప్రజలందరికీ మంచి జరుగుతుందని,శాంతిభద్రతలతో, డ్రగ్స్ రహిత సమాజంతో ముందుకు తీసుకువెళ్లే పాలన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ, కొత్తపేట మండలం మరియు అవిడి గ్రామ తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, పెద్ద ఎత్తున మహిళలు మొదలగువారు పాల్గొన్నారు.

# 500 మంది తెలుగు దేశం పార్టీలో చేరిక

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం మెరక చామవరం గ్రామానికి చెందిన 200 మంది తెలుగు దేశం పార్టీలో చేరారు. "బాబు షఉ్యరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా "మీ కోసం – మీ ఇంటికి– మీ సత్యప్రభ రాజా" కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా మెరక చామవారం గ్రామ టిడిపి నాయకులు జట్ల రాజా, 1 వ వార్డు సభ్యుడు కోట దొరబాబు, కోట చక్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోట దొరబాబు, కోట చక్రరావు, మాజీ వార్డు సభ్యుడు అడపా నాగేశ్వరావు, అడపా అమన్న, భీమలింర్యా? ఒక్క్ం రాజేంద్ర, తిరుమలనేడి రమేష్, ఏలూరు బాబూరావు, రాసంశెట్టి దొర, కోట సత్తిబాబు, సింగిరెడ్డి బాబూరావు, గాజుల ఏసుబాబు, సామినేడి వీరబాబు తోపాటు సుమారు 200 మంది సత్యప్రభ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామానికి చెందిన మరో 300 మంది పైరత్యర్థి పార్టీని వీడి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో చేరారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ సమక్షంలో ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామ మాజీ సర్పంచ్ పంచాది వీర వెంకట సూర్యనారాయణ (వీరబాబు) ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగులాపల్లి బాబ్జి, ఉప సర్పంచ్ బర్ల చక్రం, మాజీ ఉప సర్పంచ్ రేఖా దొరబాబు, వార్డు సభ్యులు బుడంకాయల రాంబాబు, సిద్దా రాజా, కట్టుమూరి లోవకుమారి, పసుపులేటి సత్తిబాబు, పంచాది చంటిబాబు, పంచాది బుజ్జిబాబు, రేఖా కృష్ణార్జున, ఆవాల చందరావు, శెట్టి బాబులు, సిద్దా దొరబాబు, చేనిబోయిన నాగార్జున, కొర్ని శ్రీను, ఒళ్ళ సత్తిబాబు, రాయుడు శ్రీను, పంచాది తిరుపతిరావు తోపాటు



సుమారు 300 మంది టీడీపీలో చేరారు. వీరికి కూడా కండువాలను వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యప్రభ రాజా మాట్లాడారు. గ్రామంలో నాకు ఘన స్వాగతం పలికిన టీడీపీ, జనసేన శ్రేణులకు మీ ఇంటికి మీ ఆడబిడ్డ వచ్చినట్లుగా ఎంతో ఆప్యాయంగా ఆహ్వా?టుపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని సత్యప్రభ అన్నారు. త్వరలో రాష్ట్రంలో జనసేన, టీడీపీల ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పడబోతుందని జోస్యం చెప్పారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామం నుండి పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతున్నా రన్నారు. టీడీపీలో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది అన్నారు. ఎవరి గౌరవానికీ ఇబ్బంది కలుగ కుండా అందర్నీ గౌరవిస్తాం అన్నారు. పార్టీ లో చేరిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు.

# ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన సర్పంచ్ : మంగయ్యమ్మ

**వాలంటీర్లకు సన్మానం....**

**100 మందికి ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ....**

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లవరం మండలం ఓడలరేవు గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఉమామహేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం సచివాలయం వద్ద రిజిస్ట్రేషన్ చేసిన జగనన్న ఇల్లు పట్టాలు సుమారు 79 పట్టాలు పంపిణీ సర్పంచ్ చేతులు మీదగా జరిగింది.సర్పంచ్ భర్త ఉమా మాట్లాడుతూ వైస్సార్సీపీ అధికారం లోకి వచ్చాక పేద ప్రజలకు ఇల్లు పట్టాలు ఇచ్చి వాటిని రిజిస్ట్రేషన్ చేసి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారని మీకు జగనన్న ఇచ్చిన పట్టాల్లో మీకే సర్వ హక్కులు వుంటాయని తెలిపారు. పట్టాలు





ఇచ్చిన స్థలాన్ని రేపటి నుండి జంగిల్ క్లీరెన్స్ చేసి ఇల్లు కట్టుకొనే విధం గా తయారు చేస్తామని తెలిపారు. ఫిబ్రవరి నెల 28%త్ర% న ఇటీవలే ఒఎన్జీసీ సహకారం తో తుఫాన్ సెంటర్ భవనం వద్ద కంటి వైద్య శిబిరం జరిగింది. మంగళవారం ఒఎన్జీసీ సమాకూర్చిన సుమారు 100 కళ్ళజోళ్లను సర్పంచ్ మంగయమ్మ చేతులు మీద గా పంపిణీ చేసారు. కొంత మందిని కంటి ఆపరేషన్ కి రిఫర్ చేసారు. అదేవిధంగా వాలంటీర్లు కు సర్పంచ్ చేతులు మీదగా సాలువాలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ మధుర కుమారస్వామి,మాజీ సర్పంచ్ పెచెట్టి నరసింహ రాజు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు పెచెట్టి బాబ్జి, గుండిమెను శ్రీను, కోలా సహదేవుడు, వార్డు మెంబర్లు, సెక్రటరీ మూర్తి, డిజిటల్ అసిస్టెంట్ మల్లేశ్వరి, వి ఆర్ ఓ, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలుకుటుంబాల సభ్యులను పరామర్శించిన జక్కంపూడి విజయలక్ష్మి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి యొక్క కుటుంబ సభ్యులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిజిసి సభ్యురాలు శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలోసీనియర్ దైవసేవకులు కొండమంచిలి జాన్ బాబురావు ఇటీవల కాలంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి పరామర్శించి ప్రగడ సానుభూతిని తెలియజేశారు. రఘుదేవపురం గ్రామంలో కృష్ణ ఇటీవల మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను చిన్న కొండెపూడి గ్రామానికి చెందిన నేలపాటి లక్ష్మి , తోటకూర సత్యవతిల కుటుంబాలను రామచంద్రపురం గ్రామానికి చెందిన దాయిన తాతయ్య కుటుంబ సభ్యులను, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన కలపటపు శివ కిరణ్ ఇటీవల కాలంలో మృతి చెందిన సందర్భంగా వారి యొక్క కుటుంబ సభ్యులను, వంగలపూడి గ్రామానికి చెందిన ఈదరపల్లి సత్యనారాయణ ఇటీవల కాలంలో మృతి చెందిన సందర్భంగా వారి యొక్క కుటుంబ సభ్యులను ముగ్గళ్ల గ్రామానికి చెందిన సూరవరపు నరసింహమూర్తి



ఇటీవల కాలంలో మృతి చెందిన సందర్భంగా వారి యొక్క కుటుంబ సభ్యులను జక్కంపూడి విజయలక్ష్మి పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఆక్రమంలోనే సీతానగరం శశికళ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న దుర్గారావును, కంచుమర్తి సూర్యారావు మోటార్ సైకిల్ యాక్సిడెంట్లో గాయపడి ఇదే హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న సందర్భంగాఇద్దరినీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పలువురు వైసీపీ నాయకులు ఎంపిపి జ్యోస్న, సుజీరాజు,బాబీ,పరామర్శించిన వారిలో వున్నారు.

# పీఎం ఎక్స్ లెన్స్ అవార్డుపై చర్చించిన డీఈఓ రమేష్

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**



మండల కేంద్రం కరప నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాల పీఎం ఎక్స్ లెన్స్ అవార్డుకు కాకినాడ జిల్లా నుంచి నామినేట్ అవ్వడం జరిగింది. ఈ మేరకు మంగళవారం కాకినాడజిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ కరప హైస్కూలును సందర్శించి, పలు అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా నుంచి 25 పాఠశాలలు నామినేట్ కాగా అందులో కరప హైస్కూలు ఒకటన్నారు. ఈపాఠశాలలను కేంద్ర బృందం పరిశీలనకు రానుందన్నారు. కేంద్రబృందం పరిశీలనకు వచ్చేసరికి పాఠశాలను అన్నిఅంశాలలో ముందుండేలా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లానుంచి నామినేట్ అయిన పాఠశాలల్లో ఒక్కొక్కదాని నుంచి నలుగురు విద్యార్థులు, నలుగురు ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికచేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫ్యూచర్ స్కిల్ ఎక్స్ పర్ట్ ప్రోగ్రాం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ల గురించి, బైజ్యూస్ ట్యాబ్ ల వినియోగం, టోఫెల్ నిర్వహణ, విద్యార్థుల్లో ఆంగ్లసామర్థాల గురించి డీఈఓ రమేష్ అడిగి తెలుసుకుని, సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి. సత్యనారాయణ, ఇన్చార్జ్ హెచ్ఎం బి. స్వర్ణరాణి, స్టాఫ్ సెక్రటరీ ఎం.రమేష్, బి. సుజాత తదితరులు పాల్గొన్నారు.



# రాజమండ్రిలో వందే భారత్ ట్రైన్‌కు స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

అభివృద్ధిలో బాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెర్చువల్గా తెలుగు రాష్ట్రాల పరిదిలో రెండు వందేభారత్ రైళ్ళను ప్రారంబించడం జరిగింది ఇందులో భాగంగా మంగళవారం సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు ప్రయాణం చేసే వందే భారత్ ట్రైన్ రాజమండ్రి రైల్వే స్టేషన్ కు చేరుకున్నది ఆ సమయం లో భారత్ మాతా కీ జై అనే నినాదంతో స్టేషన్ ప్రాంగణం మారుమోగింది ముఖ్య అతిథిగా రైల్వే ఎస్.డి.నార్త్ రవి కుమార్ సమ్మీ, రైల్వే అధికారులు రంగరాజన్, చంద్రమౌళి, తో కలిసి పాల్గొన్నారు, బిజెపి శ్రేణులు, మోడీ అభిమానులు, విద్యార్థులు, రైలు కి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్ హారిక, లక్ష్మీనారాయణ జవార్, పడాల నాగరాజు, లలిత్ జైన్, యానాపు ఏసు, ఎమ్ పరుశురాం, బోజీ హరి, చింతపల్లి సతీష్,ఎన్.వి.బీ.ఎన్.ఆచారి, తాడి కోటేశ్వరరావు, పి.వి.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం - కృతజ్ఞతలు తెలిపిన షేక్ సుభాన్



**రాజమహేంద్రవరం,విశ్వం విశ్వం వాయిస్:**

నూర్బాషా,దూదేకుల చిరకాల ఆకాంక్షలపై స్పందించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్ కృతజ్ఞతలు తెలిపారు. వారి స్పందన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబు, పవన్, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ సుభాన్ మాట్లాడుతూ నూర్బాషాల చిరకాల డిమాండ్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రత్యేకమైన చొరవతో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బీసీ డిక్లరేషన్ లో నూర్బాషాలకు వరాలను ప్రకటించారని తెలిపారు. ముస్లింలలో నూర్బాషా ముస్లింల జనాభా గణన, నూర్బాషా కులాన్ని నూర్బాషా ముస్లిం గా మార్పు చేయడం, నూర్బాషా కార్పొరేషన్ కు 100 కోట్ల రూపాయల నిధుల కేటాయింపుపై హామీ ఇచ్చారని వివరించారు. మైనారిటీ హోదా, సుప్రీం కోర్టులో ఉన్న ఓ.బీ.సీ.రిజర్వేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం, ఇస్లామిక్ బాంక్ ఏర్పాటు, 50 యేళ్ళకే 4 వేల రూపాయల వృద్ధాప్య ఫింఛను వంటి వరాల వల్ల పేద కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీని గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు.

## నిడదవోలు పీఎంపీల నూతన కమిటీ



**నిడదవోలు,విశ్వం వాయిస్ న్యూస్:**

కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) నిడదవోలు,కొవ్వూరు మండలాల సర్వసభ్య సమావేశం,కార్యవర్గ ఎన్నికలు మంగళవారం నిడదవోలు ఆనంద్ ఇన్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు లు పాల్గొని నూతన కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా పోతుల సత్య వరప్రసాద్, నూతన కార్యదర్శిగా పాండురాకుల వీర వెంకట సత్యనారాయణ,నూతన కోశాధికారి పేరూరి దాన శంకరం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ సంఘ నియమ నిబంధనల ప్రకారం ప్రతి పీఎంపీ వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రజలతో మమేకమై సేవలందించాలని సూచించారు.తొలుత రాజమండ్రి కి చెందిన సత్య కిడ్నీ%ఢ%మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎన్ సత్యప్రసాద్ కిడ్నీ లో వచ్చే రాళ్ళు గురించి చేయు ప్రాథమిక వైద్యం గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీ దేవానందం,సీహెచ్ సత్యనారాయణ మూర్తి, ఎమ్వీఎస్ సూర్యనారాయణ, ఏ కృష్ణారావు,జీవీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ.



**ఆలమూరు :- విశ్వంవాయిస్ న్యూస్:**

ఉజ్వల్ గ్యాస్ యోజన ద్వారా ఆలమూరు మండలంలోని జొన్నాడ,మూలస్థాన అగ్రహారం గ్రామాల్లో మంగళవారం అర్హులైన మహిళ లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం మోదీ అనేక పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నాగిరెడ్డి స్వామి నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొవ్వూరి సీతారామరెడ్డి, సిద్ధాంతి రాజు,మిద్దె పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల పైన-మహిళల పైన అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### నేరం రుజువు కావడంతో

### నిందితుడికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష

**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్)**

చిన్న పిల్లల పైన మరియు మహిళల పైన అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్ట పరమైన చర్యలు కఠినంగా ఉంటాయి అని డా. బి. ఆర్. అంబేద్కర్ కొనసిమ జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ హెచ్చరించారు. అంబాజీపేట పోలీస్ స్టేషన్లొ రిపోర్ట్ అయిన కేసులో ముద్దాయికి పోక్సో కోర్ట్, కాకినాడ వారు 7 సంవత్సరాలు జైలు శిక్ష , 11 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది . ఈ సందర్భంగా అంబాజీపేట ఎస్సై కే చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం అంబాజీపేట మండలం చెందిన ఒక మైనర్ బాలిక పై ముద్దాయి అయిన చప్పిడి అర్జున్ ప్రేమిస్తున్నాను అని వేదిస్తూ, బాలిక ఫోటోలను సేకరించి వాటిని మార్ఫింగ్ చేసి వేదిస్తూ, ఆమెను మానసికంగా వేదిస్తూ, ఆమెను చంపుతానని బెదిరించినట్లు 02/07/2020 న పిర్యాదు ఇవ్వగా అంబాజీపేట పోలీస్ స్టేషన్లో నిందితుడు చప్పిడి అర్జున్ పై అప్పటి స్టేషన్ ఎస్.ఐ ఎస్.కె .జానీ బాష %జతీ.చీశీ. 137/2020 బ/ం 354(ూ), 354(జ), 354(ఐ), 509, 506 ఖూజ ఖఅం ూవఙ 11 తీ/ష% 12 పోక్సో చట్టం 2012 గా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపడం జరిగింది. స్పెషల్ కోర్ట్ ఫర్ స్పీడీ ట్రయిల్ అఫ్ ఆఫేన్సుస్ అండర్ పోక్సో చట్టం -2012, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ వారు కోర్ట్ లో ట్రయిల్ జరుగగా, పిపి పితాని శ్రీనివాస రావు ప్రొసీక్యూషన్ దరుపు వాదనలు వినిపించగా ఈకేసును వాదోపవాదనల అనంతరం నేరం రుజువు కావడంతో జడ్జి ఎల్. వెంకటేశ్వర రావు నిందితుడుకి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష రూ. 11,000/- జరిమానా విధించినట్లు అంబాజీపేట పోలీసు స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ కే. చిరంజీవి మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈకేసు దర్యాప్తులో కృషి చేసిన అప్పటి స్టేషన్ ఎస్.ఐ ఎస్.కె .జానీ బాషను మరియు ట్రయల్ నందు కృషి చేసిన సిబ్బందిని ఎస్పి శ్రీ ఎస్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించినారు.




## ఎన్నికల ముందే కాంట్రాక్టు కార్మికులను పర్మెంట్ చేయండి

### మున్సిపల్ కార్మికుల సమ్మె డిమాండ్స్ పరిష్కరించండి

### తాటిపాక మధు

**రాజమండ్రి , మార్చి 12: విశ్వంవాయిస్ న్యూస్:**

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోపే మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మెంట్ చేయాలని మున్సిపల్ యూనియన్ నేత తాటిపాక మధు డిమాండ్ చేశారు . మంగళవారము ఉదయం స్థానిక సీతంపేట రామాలయం వద్ద అవరణలో యూనియన్ సమావేశము జరిగింది . దీనికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపద్యక్షురాలు దుర్గమ్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅదితిగా పాల్గున్న మధు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె లో భాగంగా కార్యకులకు ప్రభుత్వనకి జరిగిన ఒప్పదం మేరకు ఆ డిమాండ్స్ ఏ ఒక్కటి నెరవేరలేదని మధు అన్నారు . సమ్మె కాలం జీత%శీ% అమలు చేయలేదని, పెరిగిన జీతం కూడా పడలేదని అన్నారు . గత ఎన్నికల ముందు వైఎస్ జగన్ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మెంట్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదనీ మధు అన్నారు ఏ పార్టీ అయితే మాకు మేలు చేస్తారో మున్సిపల్ కార్మికులు వారికే పట్టం కడతారని అన్నారు.



## ప్రైవేట్ స్కూల్ విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం.

**కడియం.. విశ్వంవాయిస్ న్యూస్:** కడియం మండలం కడియపులంక పంచాయతి పరిధి వెంకాయమ్మ పేట గ్రామం లో మంగళవారం ఉదయం విద్యార్థులతో వెళుతున్న ప్రైవేట్ స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులతో బయలుదేరిన బస్సు వెంకాయమ్మ పేట వద్ద అదుపుతప్పి నర్సరీ మొక్కల్లో పడిపోవడంతో స్థానికులు బస్సు అద్దాలు బద్దలు కొట్టి విద్యార్థులను బయటకు తీసినట్లు వినికిడి. వారిలో ఇరువురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులసమాచారం. ప్రమాదానికి గల కారణం అతివేగమా లేక అవగాహన లేని డ్రైవర్లతో విద్యార్థులను తరలించడమా? నర్సరీ రైతులు రోడ్డు మార్జిన్లు పూర్తిగా ఆక్రమించడమా? అనేది తెలియాల్సివుంది . అయితే విద్యార్థులు సంఖ్య తక్కువగా సుమారు 15 మంది ఉండటంతో స్వల్ప గాయాలతో బయటపడినట్లు స్థానికులు తెలియ జేస్తున్నారు. కడియం ఓ ప్రైవేట్ స్కూల్ కి చెందిన బస్సుగా గుర్తించారు. ప్రమాదానికి గురైన బస్సును సంఘటనా స్థలం నుంచి హడావిడిగా స్కూల్ యాజమాన్యం తరలించింది .

## ఘనంగా వైఎస్ఆర్సిపి 14వ వార్షికోత్సవం

### మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరణ



**రంగర్‌పేట, మార్చి 12 విశ్వంవాయిస్ న్యూస్:**

రంగంపేటలో దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మంగళవారం సాయంత్రం విగ్రహాన్ని ఆవిష్కరించారు. జడ్పిటిసి పేపకాయల రాంబాబు, ఇజ్రాయెల్, రవిశంకర్, వైయస్సార్సీపి రంగంపేట మైనార్టీ సెల్ కె కృష్ణ, పాలాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవన ప్రమాణాలును పెంచటమే ప్రభుత్వం లక్ష్యం

### జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా

**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**

జీవితాలను పణంగా పెడుతూ రాత్రనకా పగలనకా సముద్రంపై కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ హి మాన్సు శుక్లా తెలిపారు. మంగళవారం ఓఎన్జీసీ పైపులైన్ డ్రిల్లింగ్ పనుల ద్వారా మత్స్య సంపదకు నష్టం వాటిల్లి జీవ నోపాధులు కోల్పోయిన మత్స్యకారులకు వరుసగా ఐదో విడత నష్ట పరిహారంగా కాకినాడ జిల్లా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు సంబంధించి జీవనోపాదులు కోల్పోయిన 23,458 మంది మత్స్యకార లబ్ధిదారులకు రూ 161.86 కోట్లను నష్టపరిహారంగా వర్చువల్ విధానంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగ పుత్రులు అభ్యున్నతికి వలసలు నివారించ దానికి వీలుగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. తెలిపారు. ఒక ప్రక్కన మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి సాగుతూ మరో పక్కన చమురు నిక్షేపాల డ్రిల్లింగ్ మూలంగా నష్టపోయిన మత్స్యకారులకు క్రమం తప్పకుండా నష్టపరిహాలను అందిస్తో%శీ%దన్నారు. ఓఎన్జీసీ పైపులైను ద్వారా జీవనోపాదులు కోల్పోయిన మత్స్యకారుల కు నెలకు రూ. 11,500 చొప్పున 6 నెలలకు గానూ ఒక్కొక్క లబ్ధిదారునికు రూ. 69,000 చొప్పున సీఎం జగన్ లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడంతో మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారన్నారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఏడు సముద్ర తీర మండలాలకు చెందిన16,408 మత్స్యకార కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ 69 వేలు చొప్పున సుమారుగా రూ. 113 కోట్లు మేర నిధులు చెల్లించడం జరిగిందన్నారు. చేపల వేటే జీవనాధారంగా బతికే మత్స్యకారులు సామాజికంగానూ, ఆర్థికంగానూ అత్యంత వెనుకబడి ఉన్నారని ఆటువంటి వారిని ముఖ్యమంత్రి అన్నివిధాలా ఆదుకు %శీ%టున్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార సామాజిక వర్గానికి సుస్థిర జీవనోపాదులు కల్పించడం తోపాటుగా వారి సంక్షేమానికి ఇ తోదికంగా సహాయపడుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా 25శాతం గ్యాస్ మన రాష్ట్రం నుండే సరఫరా అవుతోందన్నారు. సుమారు 24 వేల మంది మత్స్యకారులు మత్స్య కార భరోసా ద్వారా లబ్ధి పొందుతున్నార న్నారు. ముమ్మిడివరం శాసనస భ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ చట్టసభల్లో కూడా మత్స్య కార సమాజానికి ప్రాతినిధ్యం కలిపిస్తూ పెద్దపీట వేశారన్నారు., ప్రమాదవ శాత్తు వేటకు వెళ్లే మత్స్యకారులు చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్రేషియా ప్రభుత్వం అంది స్తుందన్నారు. మత్స్య సంపదను గిట్టుబాటు ధరలు అమ్ముకునేందు కు వీలుగా రిటైల్ షాపుల వెసులు బాటు కల్పించడం మత్స్యకార కుటుంబాల వలసలు నివారించే దుకు, చేపల వేట నిషేధ సమయం లో వారికి అండగా ఉండి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా కల్పించేందుకై మత్స్యకార భరోసా పథకం ద్వారా మత్స్యకార కుటుం బాలకు ఒక్కొక్కరికి 10 వేల రూపా యలు ఆర్థిక సహాయం వేట నిషేధ రెండు నెలల సమయానికి అందించడం జరుగుతో%శీ%దన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సామా జికంగా, ఆర్థికంగా తోడ్పాటును అందిస్తోందన్నారు మత్స్యకారుల వలసలు నివారించేందుకు మేజర్ ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తున్నారన్నారు. మత్స్యకారుల వర్గాలకు డీజిల్ పై రూ. 9 లు రాయితీలు ఇవ్వడంతో పాటు, ఆక్వా రైతులకు కరెంటు చార్జీలపై కూడా యూనిట్కు రూపాయన్నర సబ్సిడీ తో ప్రోత్స హించడం




జరుగుతుందని, ఆక్వా రైతుల సంక్షేమం కోరుతూ మత్స్య కారులు నష్టపోకుండా ఉండేందుకు ముప్పై ఐదు చోట్ల ఆక్వా ల్యాబ్ లను ప్రతి నియోజక వర్గానికి ఒక ఆక్వా ల్యాబ్ ఉండేలా చర్యలు తీసుకున్నారని ఆక్వా రైతులకు సంక్షేమానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా సహాయ సహ కారాలు తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మత్స్య ఉత్పత్తుల ఎగుమ తులకు మరింత ఊత మిచ్చేందుకు పోర్టుల నిర్మాణ పనులు జరుగు తున్నా యన్నారు.. అర్హత, నైపుణ్యం గల మానవ వనరులను తయారు చేసేందుకు తద్వారా మెరుగైన ఫిషింగ్ చేసుకునే పరిజ్ఞానం పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు మత్స్యకారులు, మత్స్య రైతులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానా లపై శిక్షణ ఇస్తున్నారన్నారు. నాణ్యమైన సీడ్, ఫీడ్ సప్లిమెంట్స్, మందులు, వలలు, ఇతర ఇన్పుట్స్ కూడా ఆర్బీకేల ద్వారా సరఫరా చేస్తున్నా రన్నారు. మత్స్య సాగు బడి కేంద్రాల ద్వారా ఆక్వా రైతులకు విస్తరణ సేవలు, పంట సలహాలు అందిస్తున్నారన్నారు.

మత్స్యకార సోదరులందరూ ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటారని ప్రభుత్వం సాయం చేస్తుందో లేదో మనకు సాయం అందుతుందో లేదో అనుమానాలను పటా పంచలు చేస్తూ చేతల్లో చూపిన ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతంగా నిలుస్తారని ఆయన అన్నారు. దేశ చరిత్రలోనే చమురు సహజవాయువుల సంస్థల నుండి నిధులు సహకరించి ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా నష్టపరిహారాలను అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల పట్ల ప్రేమానురాగాలు చూపుతు%శీ%దో అదే రీతిలో స్థానిక జిల్లా యంత్రాం గం ప్రేమానురాగా లను చూపుతూ మత్స్యకారుల సంక్షేమం పట్ల ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు . బైరవ పాలె%శీ%కు చెందిన లబ్ధిదారు మహిళ నారాయణమ్మ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలను అందించడం జరుగుతుందని 4000 ఉన్న మత్స్యకార భరోసాను పదివేల పెంచారని విద్యా వ్యాప్తికి ఇంగ్లీష్ మీడియం విద్యా బోధనకు చర్యలు తీసుకొని కార్పొరేట్ స్థాయి విద్యను పేద విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు మేనమామగా విద్య పట్ల చూపుతున్న మక్కువ మరువలేనిద న్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు గోరుముద్ద ఆరోగ్య శ్రీ కార్యక్రమాల ద్వారా ఎంతో ఊరటను కల్పిస్తున్నారన్నారు. గతంలో ప్రభుత్వాలు ఈ విధంగా సహాయపడిన దాఖలాలు లేవని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాల ముని కుమారి, దృశ్యకళల అకాడమీ చైర్మన్ కే సత్య శైలజ, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఉండేశ్వరపురం గ్రామంలో అధికార పార్టీ వైసీపీ నుంచి టిడిపి మరియు జనసేనలోకి వలసలు

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం ఉండేశ్వరపురం గ్రామంలో గొండేల దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారంలో ఉన్న వైసీపీ నుంచి ప్రతిపక్ష టిడిపిలోకి వలసలు జోరు కొనసాగిన నేపథ్యంలో తెలుగు దేశం పార్టీ రాజానగరం ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి మరియు రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కలయికతో 100 మందికి తెలుగుదేశం,జనసేన పార్టీల కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మరియు బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ సైకిల్,గాజు గ్లాస్ జోరుకు ఫ్యాన్ బేజారెత్తుతోందని అన్నారు. సీతానగరం మండల వ్యాప్తంగా వైసీపీ నేతలు,కార్యకర్తలు టిడిపిలో వలసలుగా చేరేందుకు క్యూకడుతున్నారని తెలియజేశారు. ముఖ్యంగా రాజానగర నియోజకవర్గంలో వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు ఎక్కువయ్యాయి రోజురోజుకూ వేల సంఖ్యలో పెరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండేశ్వరపురం గ్రామ ఒకటవ వార్డ్ మెంబర్ గుండెల హనుమంతు,యర్రమెల్లి అప్పన్న,దొంగర వీరబాబు,బిళ్ళా నాగబాబు,గొండేల నాగబాబు,గుమ్మళ్ళ గంగాధర్,చేబోలు సత్యనారాయణ,గుమ్మళ్ళ శ్రీను,అబ్బా ఆంజనేయులు,తమ్మిశెట్టి వెంకటేష్,మాజీ ఎంపీటీసీ భేరి శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ వనపర్తి తాతాజీ,



భేరి స్వామి నాయుడు,భేరి నాగేశ్వరరావు,భేరి జగదీష్,పోతిన హనుమంతు,భేరి నారాయణరావు, వనపర్తి పోసియ్య,కంటిపూడి కోటేశ్వరరావు,రాష్ట్ర పెరిక సాధికారక సమితి కన్వీనర్ వనపర్తి బద్రి, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, మద్దాల యేసు పాదం,ఓబులనేని కృష్ణ చైతన్య,పోలిన కృష్ణ,గద్దే సురేష్,నిగారింపు రాంబాబు,పల్లి శశికళ,వలవల రాజా,కారిచర్ల విజయ శంకర్,పోలిన పృధ్వి, పలువురు ఉండేశ్వరపురం గ్రామ జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా మాట్లాడకపోతే విమర్శకు ప్రతి విమర్శ తప్పదు

### - మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు హెచ్చరిక

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీలో అనేక ఉన్నత పదవులు అనుభవించి బయటకు గెంటివేయబడిన పాలిక శ్రీను అనే వ్యక్తి గురువింద గింజ వంటి వాడని, ఇకపై అతను నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, కార్యనిర్వాహక కార్యదర్శి మరుకుర్తి రవి యాదవ్, తెలుగు యువత నగర అధ్యక్షులు ఉర్లంకల లోకేష్ హెచ్చరించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ నాయకుడు పాలిక శ్రీను ఆదిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఆదిరెడ్డి శ్రీనివాస్, ఆదిరెడ్డి అప్పారావులపై అదే పనిగా బురద చల్లడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ఈ నెల 10వ తేదీన తమ తెలుగుదేశం జనసేన పార్టీ కూటమి ఆధ్వర్యంలో జెమినీ గ్రౌండ్‌లో జరిగిన ఎన్నికల శంఖారావం వేలాది మంది ప్రజలు హాజరై విజయవంతం కావడం, అదే రోజు మార్గాని ఎస్టేట్‌లో నిర్వహించిన శెట్టిబలిజ ఆత్మీయ సమావేశం ప్రజలు రాక వెలవెల బోవడంతో ఏం తోచని స్థితిలో పనీ పాట లేని పాలిక శ్రీను ఆదిరెడ్డి కుటుంబంపై లేని ఆరోపణలు చేస్తున్నాడన్నారు. మాట్లాడితే బ్లేడ్ బ్యాచ్... గంజాయి బ్యాచ్ ఆదిరెడ్డి శ్రీనివాస్ దగ్గర ఉన్నాయనే బదులు అధికారంలో ఉన్నది వారే కాబట్టి వచ్చి అరెస్టు చేయించుకోవచ్చన్నారు. ఈ మధ్య కాలంలో వైకాపా నాయకులు తప్పులు మీద తప్పులు చేసుకుంటూ పోతుండడం, ఆ తప్పులు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ తప్పులను ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ఆపాదించాలనే ప్రయత్నాలు ఎంపీ భరత్ రామ్ చేస్తున్నాడన్నారు. ఎంపీ భరత్ రామ్ అనుచరుడు ఒకరు గంజాయి కేసులో దొరకడం, ఇంకొకరు వారి పార్టీకే చెందిన మహిళను "నా జోలికి రావద్దండి... వస్తే పొడిసేత్తానండి" అంటూ ఫోన్లో బెదిరించడం, వారి పార్టీకే చెందిన నాయకుడు తాను డివిజన్ ఇన్‌ఛార్జ్‌ని నా ఫోనే ఎత్తవా అంటూ వాలంటీర్‌ను వేధింపులకు గురి చేయడం, తానో పెద్ద నాయకుడినంటూ ఎప్పుడు కళ్లకు నల్ల కళ్లద్దాలు పెట్టుకుని తిరిగే వ్యక్తి కొందరిని ప్రలోభాలకు గురి చేసి లక్షలు దోచేయడం జరిగాయన్నారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇటీవల పూరించిన శంఖారావంతో ఎంపీ భరత్ రామ్‌కు, అతని అనుచరుల్లో అలజడి రేగిందన్నారు. ఆదిరెడ్డి విజయం నిజంగానే రాజమండ్రికి అభయమన్నారు. వారి ట్రస్టు ద్వారానే ఏడాదికి ఎంతో మంది విద్యార్థులకు ఫీజులు




చెల్లిస్తున్నారని, నిత్యం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని, క్రీడా కారులకు కావాల్సిన పరికరాలు పంపిణీ ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అటువంటి ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను వచ్చే ఎన్నికల్లో బరపరిస్తే నగర ప్రజలకు మరింత ఉపకారం చేకూరుతుందన్న భావనలో ప్రజలు ఉన్నారన్నారు. ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు సీటు కేటాయించడంతోనే ఎంపీ భరత్ రామ్, వారి అనుచరుల గొంతులో పచ్చి వెలక్కాయపడిరది, ఎన్ని చీరలు పంపిణీ చేసినా 77 వేల మెజార్టీతో అంతిమ విజయం ఆదిరెడ్డి శ్రీనివాస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ సభలు పెట్టినప్పుడే కావాలని భరత్ రామ్ కూడా సభలు పెట్టడం సబబుకాదన్నారు. పోని అలా చేసినా ప్రజలు మాత్రం టీడీపీ సభలకే వస్తున్నారన్నారు. భరత్ రామ్‌కు నగర ప్రజలపై ఉన్నట్టుండి ఎందుకు ప్రేమ పుట్టుకువచ్చిందో అందరికీ తెలుసని, ఎన్నికల నేపథ్యంలోనే నగరంలోని హడావుడిగా రోడ్లు, డ్రైనేజీలు వేస్తున్నారన్నారు. ఉచితంగా సందర్శించాల్సిన పార్కులకు ధరలు పెట్టి సామాన్యులు వెళ్లలేని పరిస్థితికి పార్కులను తీసుకువచ్చారన్నారు. ఈ విధానాలన్నీ మారాలని, టీడీపీ %--% జనసేన కూటమి అధికారంతోనే అది సాధ్యమన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని పాలిక శ్రీను, వైకాపా నాయకులకు హెచ్చరించారు. మీడియా సమావేశంలో టీడీపీ నగర కమిటీ కోశాధికారి శెట్టి జగదీష్, కార్యదర్శి లాల్ ఖాన్ (టిల్లు), మాజీ కార్పొరేటర్ కదలి రామకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, మైనారిటీ సెల్ నగర అధ్యక్షులు అహ్మద్, ప్రధాన కార్యదర్శి బషీర్, టీడీపీ నాయకులు సలాది ఆనంద్, కుంచే ఏసు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి, జనసేన వైపరీత్యానికి ఆత్మహత్యకు గురైన బీసీ యువతి గీతాంజలి కి వైఎస్సార్సీపీ నివాళి

**రంగర్‌పేట, మార్చి 12 విశ్వంవాయిస్ న్యూస్:**

టిడిపి జనసేన సోషల్ మీడియా వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న బీసీ యువతి గీతాంజలికి రంగంపేటలో జరిగిన వైఎస్సార్సీపీ బీసీ ఆత్మీయ సమ్మేళనం సభలో నివాళి అర్పించారు. మంగళవారం రాత్రి రంగంపేటలో సభ్యులు డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బీసీ ఆత్మీయ సమ్మేళనం సభ జరిగింది. సభకు ముఖ్య అతిథులుగా రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, శాసన సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో బీసీ యువతి గీతాంజలికి కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గీతాంజలికి చేసిన సహాయాన్ని జీర్ణించుకోలేక టిడిపి జనసేన పార్టీలు ఆమెపై సోషల్ మీడియాలో చేసిన వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని, టిడిపి జనసేన వైఖరి పై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ గీతాంజలి మృతికి సంతాపం తెలియజేశారు.

## చిల్లంగి వైసిపి నుండి 30 కుటుంబాలు టిడిపిలో చేరిక




**కాకినాడ జిల్లా జగ్గర్‌పేట మార్చి 12: విశ్వంవాయిస్ న్యూస్:**

జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాభిమాని కాళ్ల దొంగబాబు తనయుడు కాళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన వైసీపీ బూత్ కన్వీనర్, గ్రామ వాలంటీర్ సూరిశెట్టి దుర్గారావు, వైసీపీ సీనియర్ నాయకులు అడారి బాబురావు, కోరాడ భీమరాజు తదితర 30 కుటుంబాలు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గోనేడ గ్రామానికి చెందిన వైసిపి ఉపాధ్యక్షులు అరాటం పోలీస్,గోనేడ, జగ్గంపేట చంటి పిల్లల డాక్టర్ కొండపల్లి రాంబాబు, గంగంపాలెం దాడి నరసింహామూర్తి, తదితరులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ నెహ్రూ టిడిపి కండువాలతో సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతుందని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి కార్యకర్త ఈ 45 రోజులు సైనికుడిల పోరాడి సంకీర్ణ ప్రభుత్వం గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, నీలం శ్రీను, కాళ్ల వెంకటేష్, కొత్త కొండ బాబు, కుర్ల చినబాబు కాళ్ళ తాతీలు, ఎడ్ల కృష్ణ, ఎల్లపు శివరామకృష్ణ, పల్లా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న భారతీయ జనతాపార్టీని ఓడించండి



### - దళిత సంఘాల నేతలు పిలుపు

**మామిడికుదురు, మార్చి 12 : విశ్వంవాయిస్ న్యూస్:**

రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న భారతీయ జనతాపార్టీని ఓడించండి అంటూ దళిత సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా మామిడికుదురులో మంగళవారం రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ భూపతి వెంకటపతి ఇంటి వద్ద దళిత సంఘాల నాయకుల సమావేశం నల్లి శ్రీనివాస్ అధ్యక్షుతన జరిగింది. ఈ సమావేశంలో మామిడికుదురు మండల అంబేడ్కర్ యువజన సంఘం, జిల్లా దళిత చైతన్య వేదిక, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, దళిత హక్కుల పోరాట సమితి, దళిత గిరిజన అదివాసి సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీకి నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న బీజేపీ నాయకుడు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలు మతతత్వ పార్టీ అయ్యినా భారతీయ జనతాపార్టీని ఓడించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయ్యాలని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అనంతరం బీజేపీని ఓడించండి రాజ్యాంగాన్ని కాపాడండి అంటూ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. త్వరలోనే తదుపరి కార్యాచరణ నిమిత్తం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొంతు మణిరాజు, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు కలిగితి పళ్ళంరాజు, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ దేవ రాజేంద్రప్రసాద్, దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్దనారావు, దళిత గిరిజన అదివాసి సంఘ రాష్ట్ర కన్వీనర్ చిలకపాటి శ్రీధర్, అంబేద్కర్ యువజన సంఘ ప్రధాన కార్యదర్శి మట్టా సత్తిబాబు నాయకులు బొడ్డపల్లి పుల్లయ్య, పాముల హర్షవర్ధన్, కాకర విశ్వనాథం, బత్తుల జనార్దనారావు, రిటైర్డ్ ఎంఈవో నీతిపూడి చంద్రరావు, నాగబత్తుల రామారావు, రొక్కం వెంకటేశ్వరరావు, భూపతి విజయకృష్ణ, దీపాటి సత్యంబాబు, నూటుకూర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దినసరి కూలీలతో ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు మాటామంతి

**రాజమహేంద్రవరం : విశ్వంవాయిస్ న్యూస్:**

రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టిడిపి - జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు దినసరి కూలీలను కలుసుకున్నారు. స్థానిక దేవి చౌక్ లో వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు ఉదయం వందలాది మందిగా కూలీలు అక్కడకు చేరుకోవడం పరిపాటి. అయితే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు మంగళవారం ఉదయాన్నే అక్కడ చేరుకుని దినసరి కూలీలను కలుసుకుని వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం కూలీల పట్ల అనుసరించిన తీరు, వింత నిబంధనలతో ఇసుక కొరత సృష్టించి పనులు లేకుండా చేయడం వల్ల ఏర్పడ్డ ఇబ్బందులను కూలీలకు గుర్తు చేశారు. నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ద్వారా పార్వతి సుందరి, పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, స్థానిక టీడీపీ నాయకులు, యువకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.



# అవార్డ్ వేడుకలో అందాల లైగర్

లైగర్ బ్యూటీ అనన్య పాండే ఆకట్టుకునే అందం సోషల్ మీడియాలో రెగ్యులర్ గా వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉన్నాం.

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో సౌత్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అనన్య పాండే. ఈ అమ్మడు తెలుగు లో నటించిన మొదటి సినిమానే కమర్షియల్ గా నిరాశ పరచడంతో ఆ తర్వాత మళ్లీ సినిమాను చేయలేదు. అయితే బాలీవుడ్ లో మాత్రం ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. లైగర్ బ్యూటీ అనన్య పాండే ఆకట్టుకునే అందం సోషల్ మీడియాలో రెగ్యులర్ గా వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా మరోసారి ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తాజాగా ఒక అవార్డ్ వేడుకలో ఈ అమ్మడు సందడి చేసింది. తాజా అవార్డ్ వేడుకలో డిఫరెంట్ ఔట్ ఫిట్ లో మెరిసిన అనన్య పాండే ఎప్పటిలాగే అవార్డు వేడుకకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి స్టైలిష్ లుక్ లో అనన్య పాండే కనిపించి మెప్పించింది. ఆ అవార్డు వేడుకలో ఈ అమ్మడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే... రెండు సినిమాల్లో నటిస్తోంది. గత ఏడాది మూడు సినిమాల్లో నటించిన అనన్య పాండే ఇప్పటికే రెండు సినిమాలకు కమిట్ అయ్యి వాటిని చేస్తుంది. ఈ ఏడాది మరో రెండు మూడు సినిమాలకు కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# శోభిత గ్లామర్ ట్రీట్..

ఈసారి ఔట్ స్టాండింగ్ ఇక అడవి శేష్ మేజర్ తో టాలీవుడ్ లోకి అడుగుపెట్టి.. ఒక్కసారిగా విపరీతమైన క్రేజ్ దక్కించుకుంది ఈసారి ఔట్ స్టాండింగ్ శోభితా ధూళిపాళ్ల.. ఈ పేరు తెలియని మూవీ లవర్స్ బహుశా ఉండరేమో. ఆంధ్రప్రదేశ్లో పుట్టి పెరిగిన ఈ అమ్మడు.. ఇప్పుడు హాలీవుడ్ లో కూడా ఆఫర్లు దక్కించుకుంటూ తన సత్తా చాటుతోంది. తెనాలి ముద్దుగుమ్మ అయిన శోభిత.. బాలీవుడ్ ద్వారా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. 2016లో రామన్ రాఘవ్ 2.0 మూవీతో తొలిసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకుంది. / ఇక అడవి శేష్ మేజర్ తో టాలీవుడ్ లోకి అడుగుపెట్టి.. ఒక్కసారిగా విపరీతమైన క్రేజ్ దక్కించుకుంది. కేవలం బాలీవుడ్, టాలీవుడే కాకుండా.. మిగతా భాషల్లో సినిమాలు చేసింది. మలయాళ, తమిళ చిత్రాల్లో నటించి సౌత్ లో స్టార్ హీరోయిన్ గా పేరు సంపాదించుకుంది. పొన్నియన్ సెల్వన్ రెండు పార్టుల్లో మహారాణిగా ఆకట్టుకుంది. మరోవైపు సోషల్ మీడియాలో కూడా సందడి చేస్తుంటోంది. డైలీ అప్డేట్స్ ఇస్తూ తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది. క్రేజీ ఔట్ ఫిట్స్ లో కిక్కిచ్చే పోజులు ఇస్తుంటోంది. రకరకాల స్టిల్స్ తో కుర్రకారును మైమరపిస్తుంటోంది. చీరల్లో నెట్టింట హీట్ పుట్టిస్తుంటోంది. చీరల్లో కూడా గ్లామర్ షో చేయొచ్చని ప్రూవ్ చేస్తుంటోంది. తాజాగా ఈ బ్యూటీ ఇంగ్లీష్ బ్రైడ్స్ టుడే మ్యాగ్ జైన్ పై దర్శనమిచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని శోభిత రీ పోస్ట్ చేసింది. దాంతోపాటు కొన్ని పిక్స్ షేర్ చేసింది. అందులో వైట్ కలర్ డిజైనర్ ఫ్రాక్ లో తన పోజులతో కుర్రకారు గుండెల్లో హీట్ పుట్టిస్తోంది. మత్తెక్కించే కళ్లతో కైపుగా చూస్తూ క్లీన్ బౌల్డ్ చేస్తోంది. ఔట్ స్టాండింగ్ స్టిల్స్ తో నెటిజన్లు కట్టి పడేస్తోంది. ఎద అందాలు చూపిస్తూ ఫిదా చేస్తోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. సో బ్యూటిఫుల్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఏదేమైనా శోభిత అందాలకు పక్కాగా ఫిదా అవ్వాల్సిందేంటూ రచ్చ రచ్చ చేస్తున్నారు. తమ కామెంట్లతో బ్యూటీని ఇంకా ఎంకరేజ్ చేస్తున్నారు. శోభిత గ్లామర్ కు హాలీవుడ్ టు టాలీవుడ్ అంతా ఫ్యాన్సేనని అంటున్నారు.

క్రీడా వాయిస్



# అదరగొట్టిన ఆర్సీబీ..

## 113 పరుగులకే ముంబయి ఆలౌట్

దిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్లో భాగంగా ముంబయి ఇండియన్స్తో జరుగుతోన్న మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లు అదరగొట్టారు. ఎలిస్ పెర్రీ విజృంభించి ఆరు వికెట్లు తీసిన వేళ ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఒక ఓవర్ మిగిలి ఉండగానే 113 పరుగుల వద్ద ఆలౌటైంది. ఓపెనర్లు సజన(30), హెలీ మ్యాథ్యూస్(26) ఫర్వాలేదనిపించారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన బ్యాటర్లు తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. బెంగళూరు బౌలర్లలో ఎలిస్ పెర్రీ 6 వికెట్లు పడగొట్టింది. సోఫీ మోలినిక్స్, సోఫీ డివైన్, ఆశ, శ్రేయాంక ఒక్కో వికెట్ తీశారు. కీలక మ్యాచ్లో బెంగళూరు విజయం సాధించాలంటే 114 పరుగులు చేయాలి.

# రెండోరౌండ్‌కు సింధు

## ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ



లండన్: ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు దక్కాయి. మంగళవారం నుంచి ప్రారంభమైన టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్‌లో పివి సింధు రెండోరౌండ్‌కు చేరగా.. ఆకర్షి కశ్యప్ ఓటమిపాలైంది. అలాగే పురుషుల సింగిల్స్‌లో 7వ సీడ్ హెచ్ఎస్ ప్రణరు అనూహ్యంగా తొలిరౌండ్‌లోనే పరాజయాన్ని చవిచూశాడు. మహిళల సింగిల్స్‌లో పివి సింధు 21-10తో తొలి గేమ్‌ను చేజిక్కించుకున్న తర్వాత జర్మనీకి చెందిన యొన్నే లీ గాయంతో టోర్నమెంట్‌నుంచి నిష్క్రమించింది. మరో సింగిల్స్ పోటీలో ఆకర్షి కశ్యప్ 16-21, 11-21తో టయ్జుపో(చైనీస్ తైపీ) చేతిలో వరుససెట్లలో ఓడింది. ఇక పురుషుల సింగిల్స్‌లో స్టార్ ఆటగాడు ప్రణయ్ 14-21తో తొలి గేమ్‌ను చేజిక్కించుకున్నా.. ఆ తర్వాత రెండు సెట్లను 13-21, 13-21తో ఓటమిపాలయ్యాడు. నేడు జరిగే ఇతర పోటీల్లో కిదాంబి శ్రీకాంత్, మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

# టీ20 ప్రపంచ కప్..

## కోహ్లీని పక్కనపెడతారా?



ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచకప్ టోర్నీ (T20 Worlcup% 2024) మరికొన్ని నెలల్లో జరగనుంది. ఈక్రమంలో జట్టులో ఎవరుంటారు, ఎవరుండరు అనే విషయంలో చర్చలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. గత కొంతకాలంగా టీమ్ఇండియాకు, ముఖ్యంగా టీ20లకు దూరంగా ఉన్న మాజీ సారథి విరాట్ కోహ్లీ)ని జట్టులోకి తీసుకుంటారా? లేదా? అనేదే ఇప్పుడు చర్చ. యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం కోసం విరాట్‌ను పక్కనపెడతారన్న కథనాలు వినిపిస్తున్నాయి.

టీమ్ఇండియా సీనియర్లు కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లీ దాదాపు ఏడాదిపాటు అంతర్జాతీయ టీ20లు ఆడలేదు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్‌లో మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు జట్టులో చేరారు. టోర్నీలో రోహిత్ శతకంతో అదరగొట్టగా.. కోహ్లీ ఆకట్టుకునే ప్రదర్శన చేయలేదు. అఫ్గాన్‌తో తొలి టీ20కి దూరమైన విరాట్.. రెండో మ్యాచ్‌లో 29 పరుగులు చేశాడు. మూడో గేమ్‌లో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. దీంతో పొట్టి ప్రపంచకప్‌లో వీరిద్దరికి చోటు కల్పించడంపై పలు ఊహాగానాలు మొదలయ్యాయి.

రోహిత్ శర్మ సారథ్యంలోనే టీమ్ఇండియా ప్రపంచకప్‌లో తలపడుతుందని చెప్పిన బీసీసీఐ కార్యదర్శి జై షా.. కోహ్లీ గురించి స్పష్టత ఇవ్వలేదు. దీని గురించి తర్వాత చర్చిస్తామని అన్నారు. దీంతో టీ20 ప్రపంచకప్‌లో విరాట్ స్థానంపై సందిగ్ధం నెలకొంది. ఈక్రమంలోనే తుది నిర్ణయాన్ని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఎంపిక కమిటీకి బీసీసీఐ వదిలేసినట్లు తెలుస్తోంది.

అఫ్గాన్‌తో టీ20 సిరీస్ సమయంలో కోహ్లీతో అగార్కర్ మాట్లాడినట్లు సమాచారం. టీ20ల్లో మరింత దూకుడుగా ఆడాలని అతడికి సూచించినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్‌లో యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం కోసం రాబోయే ప్రపంచకప్‌లో విరాట్‌ను పక్కనపెట్టాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై కోహ్లీకి నచ్చజెప్పే బాధ్యతను అగార్కర్‌కు బోర్డు అప్పగించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఒకవేళ, కోహ్లీని జట్టులోకి తీసుకోకపోతే.. మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, తిలక్ వర్మ, శివమ్ దూబే వంటి వారిని ఎంపిక చేసే అవకాశాలున్నాయి.

**ఐపీఎల్‌పై ఆధారపడి..**

కోహ్లీపై ఎంపిక కమిటీ ఇప్పుడే తుది నిర్ణయం తీసుకోకపోవచ్చని తెలుస్తోంది. త్వరలో జరగబోయే ఐపీఎల్‌లో అతడి ప్రదర్శనపై ఆధారపడి ఉందని సమాచారం. గతేడాది ఐపీఎల్‌లో కోహ్లీ 639 పరుగులు చేశాడు. గత కొంతకాలంగా జట్టుకు దూరమైన అతడు.. త్వరలోనే ఆర్సీబీ క్యాంప్‌లో చేరతాడని తెలుస్తోంది. అంతర్జాతీయ టీ20ల్లో 4,037 పరుగులతో కోహ్లీనే అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అతడి తర్వాత 3,974 పరుగులతో రోహిత్ రెండో స్థానంలో ఉన్నాడు.

# యశస్వీ జైశ్వాల్‌కు ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డు..

టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్ తొలిసారి ప్రతిష్టాత్మక ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డును గెలుచుకున్నాడు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో అత్యుత్తమ ప్రదర్శనకుగాను జైశ్వాల్‌కు ఈ అవార్డు దక్కింది. గత నెలలో ఇంగ్లండ్‌తో మూడు టెస్టులు ఆడిన యశస్వీ ఏకంగా రెండు డబుల్ సెంచరీలు చేశాడు. ఓవరాల్‌గా ఇంగ్లండ్ సిరీస్‌లో జైశ్వాల్ ఏకంగా 712 పరుగులతో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఫిబ్రవరి నెల మహిళల ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ అన్నాబెల్ సదర్లాండ్ ఎంపికైంది. గత నెలలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో సదర్లాండ్ అద్భుతంగా రాణించింది.



విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com